కర్నూలు | నంద్యాల
వార్త
26 నవంబర్ 2025 బుధవారం పేజీలు 4

## గుంతనాల గ్రామం.. రైతన్నా మీకోసం కార్యక్రమంలో.. పాల్గొన్న మంత్రి ఫరూక్

**నంద్యాల నవంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి :**
నంద్యాల మండలం గుంతనాల గ్రామంలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతన్నా మీకోసం" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ గ్రామంలోని రైతుల ఇంటింటికి స్వయంగా తిరిగి, "రైతన్నా మీకోసం" పాంప్లెట్ పేపర్లను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు మరియు కార్యక్రమాల గురించి ఆయన రైతులకు వివరంగా అవగాహన



కల్పించారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పలు చారిత్రక నిర్ణయాలు తీసుకుందని మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సేవలు మరియు పథకాల గురించి రైతులకు పూర్తి స్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమం నంద్యాల టిడిపి మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి , ఎంపీడీవో, వ్యవసాయ శాఖ అధికారులు మరియు రైతులు , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మద్యం మత్తులో.. యాక్సిడెంట్..!

: ఒకరు స్పాట్ డెడ్.. మరొకరు విషమం
: కమలం పార్టీ నాయకుడిగా అనుమానాలు
: ఆదోనికి చెందిన మరో బడా వ్యాపారవేత్త సైతం కారులో...
: కేసులు తారుమారు చేసేందుకు రాజకీయ ఎత్తుగడలు



**ఎమ్మిగనూరు రూరల్ / కర్నూలు, నవంబర్ 25 ప్రభాతవార్త**
రాజకీయ నేతలం.. మేమేం చేసిన చెల్లుతుంది.. అంతా మా ఇష్టం అంటూ ఓ నాయకుడు మద్యం మత్తులో దారిన పోయే వ్యక్తులను కారుతో ఢీకొట్టాడు. ఒకరు స్పాట్లో మృతి చెందగా.. మరొకరు ఆసుపత్రిలో ప్రాణాపాయంలో ఉన్నాడు. ఇంత జరిగితే సదరు బాధ్యత కలిగిన నాయకులు దగ్గరుండి పరిస్థితి చక్కదిద్దాల్సింది పోయి.. పారిపోయి ముఖాలు చాటేశారు. అంతటితో ఆగలేదు. ఆ కేసును తారుమారు చేసేందుకు సైతం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

2లో



# రైట్.. రైట్..!

- చెక్‌పోస్టులు దాటుతున్న సెస్సు..!
- అధికార నేతల కనుసన్నల్లో మార్కెట్ కమిటీల చెక్‌పోస్టులు..!
- ఆదాయానికి గండి కొట్టి జేబులు నింపుకుంటున్న వ్యాపారులు
- సందట్లో సడేమియా తీరున అధికారులు, సిబ్బంది చేతివాటం.!
- ఎక్కువ ఆదాయం ఇచ్చే చెక్‌పోస్టుల్లో సిబ్బందితో నెలవారీ మామూళ్లు
- పైరవీలు, సిఫారసులతో డ్యూటీలు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఈ మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో చెక్‌పోస్టులు ఉన్నాయి. ఈ చెక్‌పోస్టుల ఆధారంగానే వ్యాపారులు అక్రమంగా తరలిస్తున్న పంట ఉత్పత్తులపై సెస్సు వసూలు చేయాల్సిన ఉంది. అధికారులు, సిబ్బంది చెక్‌పోస్టులను సమర్థవంతంగా పని చేయిస్తే.. ప్రతి నెలా రెండు జిల్లాల్లోనే రూ. కోట్లకు పైగానే సెస్సు రూపంలో ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుంది. అయితే తక్కువ రూ. కోట్లు మాత్రమే ఏటా మార్చి చివరి నాటికి వసూలు చేసేందుకు అధికారులు, సిబ్బంది పరిమితమైపోయారు. ప్రస్తుతం అధికార నేతల కనుసన్నల్లో ఈ చెక్‌పోస్టుల్లో భారీగా అక్రమాలు చోటు చేసుకుంటున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు అధికారులు, సిబ్బంది అధినేతల పేర్లు చెప్పి వ్యాపారుల నుంచి పెద్ద ఎత్తున అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. చెక్‌పోస్టుల్లో డ్యూటీలు చేస్తే భారీగా జేబులు నింపుకోవచ్చనే ఉద్దేశంతో కొంత మంది సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు అధికార నేతలతో సిఫారసు లెటర్లు తెచ్చుకుంటున్నారన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి :**





**పని చేస్తున్నవి కొన్నే..?**
కర్నూలు, నంద్యాల జిల్లాల్లో రైతుల నుంచి పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్న వ్యాపారుల ద్వారా సెస్సు వసూలు చేసేందు కోసమని ఉమ్మడి జిల్లాలో మార్కెట్ కమిటీలు ఏర్పాటు చేశారు. కర్నూలు, కోడుమూరు, మంత్రాలయంతో పాటు ఆదోని, నంద్యాల, ఎమ్మిగనూరు, ఆళ్లగడ్డ, డోన్, నందికొట్కూరు, ఆత్మకూరు, బనగానపల్లె, పాణ్యం, ఆలూరు, పత్తికొండలో మార్కెట్ కమిటీలు ఉన్నాయి. వాస్తవంగా ఈ మార్కెట్ యార్డుల్లో రైతులు పండించిన పంట ఉత్పత్తులను వ్యాపారుల చేత కొనుగోలు చేయించి వారికి మద్దతు ధరను అందించడమే కాకుండా వ్యాపారుల నుంచి ఒక శాతం సెస్సు రూపంలో ఆదాయాన్ని రాబట్టాలి. దాదాపు రూ. కోట్ల దాకా ఖర్చు చేసి ఈ మార్కెట్ కమిటీల పరిధిలో మార్కెట్ యార్డులను ఏర్పాటు చేశారు. అయితే.. ఈ మార్కెట్ యార్డులు పని చేస్తే తమ ఆదాయానికి ఎక్కడ గండి పడుతుందోనన్న భయంతో ఉమ్మడి జిల్లాలోని వ్యాపారులు అధికార నేతలపై ఒత్తిడి తెచ్చి మార్కెట్ యార్డులు ఏ మాత్రం పని చేయకుండా చేయగలిగారు. ప్రస్తుతం నంద్యాల జిల్లాలో ఏ ఒక్క మార్కెట్ యార్డులో కూడా రైతుల పంట ఉత్పత్తుల విక్రయాలు జరగడం లేదు. నందికొట్కూరులో మాత్రం నామమాత్రంగా మొక్కజొన్న కొనుగోళ్లు చేస్తున్నారు. కర్నూలు జిల్లాలో కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరులో నామమాత్రంగా పంట ఉత్పత్తుల విక్రయాలు జరుగుతున్నాయి. రైతులకు మద్దతు ధర అందించేందు కోసం మార్కెట్ యార్డులను ఏర్పాటు చేస్తే అధికార నేతల పుణ్యమా..

• వివరాలు 2లో

## కొనుగోలు కేంద్రాలలో.. ఆకస్మిక తనిఖీలు





**కర్నూలు నవంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి :**
కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు రోజు వారి తనిఖీల నిమిత్తము యం. శ్రీరాముడు, అసిస్టెంట్ కంట్రోలర్, లీగల్ మెట్రాలజీ, కర్నూలు జిల్లా, ఎస్. ఎం డి. గౌస్ ఇన్స్పెక్టర్ లీగల్ మెట్రోలజీ కర్నూల్ వారు కర్నూలు, గూడూరు, సి. బెళేగల్, ఆస్పరి, ఆదోని మండలాల నందు ధాన్యము, మొక్కజొన్న మరియు పత్తి వ్యాపారస్తుల కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించదమైనది. తనిఖీలు క్రింది విధముగా ఉన్నవి: 1. శ్రీ రాజు, మొక్కజొన్న కమిషన్ ఏజెంట్, నిదజూరు.
2. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ట్రేడర్స్, సి. బేలెగల్. 3. శ్రీ టీమమప్ప, కాటన్, బిణిగేరీ గ్రామము, ఆస్పరి మండలము 4. శ్రీ శరత్ బాబు, కాటన్, సదాపురము గ్రామము, ఆదోని మండలం . 5. యస్. వి. యల్. టి. జిన్నింగ్ ఫ్యాక్టరీ, ఆస్పరి రోడ్, ఆదోని. 6. శ్రీ ఓం సాయిరాం కాటన్, ఆస్పరి రోడ్, గోనబావి గ్రామము, ఆదోని మండలం. 7. శ్రీ ఈరన్న కాటన్ హేకార్, ఎమ్మిగనూరు రోడ్డు, ఆదోని... పైన పేర్కొన్న కొందరు వ్యాపారస్తులు ఉపయోగిస్తున్న తూకపు యంత్రాలు రీ వెరిఫికేషన్/స్టాంపింగ్ గడువు దాటినవి అని గుర్తించడంతో, లీగల్ మెట్రాలజీ చట్టం, 2009లోని సెక్షన్ 8/25 ప్రకారం, 3 కేసులు నమోదు చేసి,సంబంధిత కేసులను చట్టప్రకారం కంపౌండ్ చేసి రూ. 14000// ల జరిమానాలు విధించడం జరి ప్రతి ఒక్క వ్యాపారస్తుడు ఖచ్చితముగా వారు వాడే తూకపు యంత్రాలను లీగల్ మెట్రలజీ శాఖ వారిచే సరిచూచి ముద్ర వేయించుకొనవలెను తదుపరి లీగల్ మెట్రాలజీ శాఖ వారిచే జారీ చేయబడ్డ వెరిఫికేషన్ సర్టిఫికేట్ ను తమ వ్యాపార సముదాయములో ప్రదర్శించవలెను,అలా చేయని వ్యాపారస్తుల పై చట్ట పరమైన కఠినమైన చర్యలు తీసుకొనబడును. అలాగే వినియోగదారులు గాని పత్తి రైతులు తాము తూకము



వేఉయించుకొనే తప్పుడు దళారులు వాడు తూనీకపు యంత్రములు లీగల్ మెతరాలజీ శాఖ వారిచే ముద్ర వేఇంపబడినవ లేదా అని గమనించాలి. వ్యవసాయదారులు మరియు వ్యాపారులు ఎటువంటి అనుమానాలు లేకుండా నిష్పక్షపాతంగా వాణిజ్యం జరిగేలా భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగించ బడతాయి

## రైతుల అభివృద్ధే.. ప్రభుత్వ ధ్యేయం

**- రైతన్న మీకోసంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**పాములపాడు, నవంబరు 25, ప్రభాతవార్తః**
రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు అన్నివిధాలుగా అండగా నిలిచేందుకు రైతన్న మీకోసం కార్యక్రమం రాష్ట్రమంతా నిర్వహిస్తున్నట్లు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయూర్య అనా న్నరు. మంగళవారం పాములపాడు మండలంలోని జూటూరు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం వ్యవసాయ అధికారి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర యంలో నిర్వహించారు. కార్య క్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు ముఖ్యమంత్రి సందేశం కరపత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. మీకోసం కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నుండి రైతులకు అందించే సహకారాన్ని తెలియజేయడం, రానున్న కాలంలో ప్రభుత్వం ఐదు పంచసూత్రాలను పాటించి డిమాండ్ అధారిత పంటలను వేసుకునేందుకు రైతులను ప్రోత్స హించడం మారుతున్న కాలానికి అనుగుణంగా పంట మార్పిడి చేయడం చిరుధాన్యాల పంటలను సాగుచేయడం వంటి అంశాలపై రైతులకు తెలిపేందుకు ఈకార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఓ పక్క ఇరిగేషన్‌ప్రాజెక్టుల ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారని మరోపక్క వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నారన్నారు. రానున్న కాలంలో రైతులకు ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో చంద్రశేఖర్, తహశీల్దార్ సుభద్రమ్మ, సర్పంచ్



నాయిని సావి త్రమ్మ, నీటి సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీలు హరినాథ్‌రెడ్డి, బి వెంకటేశ్వర్‌రావు, సొసైటి చైర్మన్ గోవింద్, టీడీపీ నాయకులు కృష్ణయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, మధుసూధన్‌రావు, ఉపేంద్ర, జయచంద్ర, స్వాములు, శివశంకర్‌స్వామి, సర్పంచులు బాల మల్లేశ్వర్‌రెడ్డి, వర ప్రసాద రావు, నాయకులు రాముచౌదరి, భాస్కర్‌రెడ్డి, సురేష్, రాముడు, మోహన్‌గౌడ్, అర్జున్ గౌడ్, మనోహార్ వివిధ గ్రామాల నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన మంత్రి టీజీ భరత్

**కర్నూల్ హాస్పిటల్ నవంబర్ 25 ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమైన విధంగా పూర్తి సహకారం అందించాలని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ను కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కలిశారు. పారిశ్రామిక లాజిస్టిక్‌లను బలోపేతం చేయడానికి మరియు రాష్ట్ర ప్రధాన పారిశ్రామిక పార్కుల పోటీతత్వాన్ని పెంచడానికి ఓర్వకల్ మరియు శ్రీ సిటీ వద్ద రైల్వే సైడింగ్‌ల విషయంపై ఆయనతో చర్చించినట్లు తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు టీజీ భరత్ పేర్కొన్నారు. అంతేకాకుండా కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైలు సౌకర్యం కల్పించాలని కోరినట్లు తెలిపారు. విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు మరియు వ్యాపార వర్గాలకు రైలు సౌకర్యం ఉండటం వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయనకు వివరించినట్లు తెలిపారు. దీనిపై కర్నూలు ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ విషయంపై కూడా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టీజీ భరత్ చెప్పారు. వీటన్నింటినీ పరిశీలించి తగు విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.



## ధరలు లేక.. దిగాలు..!

- అన్నదాతకు అండగా నిలిచేది ఏవరు
- మద్దతు ధరపై ఊసేలేని వైనం
- పంటకోత యంత్రాల ఏజెంట్ల సైర్యవీహారం





**బండిఆత్మకూరు, నవంబరు 25, ప్రభాతవార్తః**
బండిఆత్మకూరు మండలంలో దాదాపు 25 వేల హెక్టార్లలో వరి పంట సాగుచేశారు. అయితే ప్రస్తుతం మండలంలోని కొన్ని గ్రామాల్లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. అన్నదాతను వెంటా డిన విఫరీతమైన తెగుళ్ల ప్రకృతి వైపరిత్యాలతో అన్నదాత విల విల లాడుతున్నారు. గతంతో పోలిస్తే పంట దిగుబడులు చాల వరకు తగ్గిపో యాయి. ప్రభుత్వం మద్దతు ధర రూ.2530లు ఉండగా బండిఆత్మకూరు మండలంలో మద్దతు ధర ఊసేలేకపోవడం బాధ కరం. ఇదంతా తెలిసినా వ్యవసాయ అధికారులు పట్టించుకోకపోవడంపై అన్నదాతలు అగ్రహాం వ్యక్తం చేస్తున్నారు. మద్దతు ధర ప్రకారం బస్తా రూ.1800 ఉండగా కేవలం రూ.1400 నుండి రూ.1500 లకు కొనుగోలు చేస్తు దళారులు సొమ్ముచేసుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ మద్దతు ధరపై దృష్టిసారించి అన్నదాతకు అండగా నిలవాల్సింది ఉండగా రైతుల సమసయ పట్టించుకునే వారు కరువయ్యారని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పంటను కోసుకోవాలంటే ఏజెంట్ల చుట్టు ప్రదక్షణలు చేయాల్సి వస్తోంది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే పంట కోత పనులు చేపట్టాలి కానీ ఏజెంట్లు మాత్రం తమ స్వలాభం కోసం రాత్రి 12 గంటల వరకు పంట కోత కోయించుకోవాల్సిందేనని లేదంటే మీఇష్టం అంటూ సైర్యవిహారం చేస్తున్నారు. ఏజెంట్ల అగడాలను అరికట్టాల్సింది ఏవరు అని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు. రాత్రి సమయంలో పంట కోత చేస్తే ధాన్యం తేమశాతం ఎక్కువ అయి దళారులు కొనేపరిస్థితి ఉండదు. కానీ ఏజెంట్లు మాత్రం తమ ఆదాయం కోసం ఎప్పుడైనా కోయించుకోండి లేదంటే మీ ఇష్టం అంటూ రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. బండిఆత్మకూరు గ్రామంలో ఒక ఏజెంటుకు దాదాపు 13 వరికోత యంత్రాలు ఉన్నాయి. అతని చెప్పివిధంగా రాత్రి సమయాల్లో పంట కోత చేసుకోండి అంటూ రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. రాత్రి సమయంలో పంటకోత చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతూన్న ప్రశ్నించే అధికారి లేకపోవడం బాధకరం. ఇప్పటికైన అధికారులారా మేల్కోండి దళారులు, ఏజెంట్ల బారి నుండి అన్నదాతలను కాపాడాలంటూ మండల రైతులు వేడుకుంటున్నారు.

## నంద్యాలలో మైనర్ బాలిక.. అదృశ్యం..!

: ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన..
: అదృశ్యమై వారం రోజులు గడుస్తున్న ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఆందోళన
: కళాశాలకు వెళ్తున్నా.. అని చెప్పి ఇంటి నుంచి వెళ్ళి కనిపించని మైనర్ బాలిక..

**నంద్యాల నవంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి**
బండి ఆత్మకూరు మండలం సింగవరం గ్రామానికి చెందిన మైనర్ బాలిక నంద్యాల్లోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సం చదువుతున్నట్లు తెలిపిన కుటుంబ సభ్యులు.. నంద్యాల చందన బ్రదర్స్ బోర్డు దగ్గర చివరి సారిగా కనిపించినట్లు తెలిపిన గ్రామస్థులు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన నంద్యాల 1వ పట్టణ పోలీసులు. విచారణలో పురోగతి లేనందున పోలీసులపై కుటుంబ సభ్యుల ఆగ్రహం. పోలీసులు సీరియస్‌గా తీసుకోవడంలేదని..

• వివరాలు 2లో



# సిఎం నిర్ణయాలతో.. ప్రభుత్వవైద్యం నిర్వీర్యమవుతుంది..!

– పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త :** ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయాలతో ప్రభుత్వ వైద్యం నిర్వీర్యమవుతుందని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని అనకల వీధి 11వ వార్డులో మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా మంగళవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవితో పాటు జిల్లా, నియోజకవర్గ, మండల వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు, వైకాపా కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రచ్చబండకు హాజరైన ప్రజలను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ తరహాలో వైద్యం అందించాలని పేదవిద్యార్థులు సైతం వైద్యవిద్యను అభ్యసించాలని గత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 17 వైద్యకళాశాలలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టి 7 కళాశాలలు పూర్తిచేసి ప్రారంభించారన్నారు. ఇక మిగిలిన 10 కళాశాలలను కూటమి ప్రభుత్వం నిధులు లేవని సాకుగా చూపుతూ ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీని సైతం నిర్వీర్యం చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం అని విమర్శించారు. వైకాపా కార్యకర్త నాగిరెడ్డి త ండ్రి కొద్దిరోజుల క్రితం చనిపోవడం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,వెల్దుర్తి గ్రామసర్పంచ్ ముత్యాలశైలజ, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి దేశాయ్‌సమీర్ కుమార్‌రెడ్డి, ఆరీ ్టఐ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, పత్తికొండ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ నర్సి ంగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, నాయకులు మాజీ సర్పంచ్ ఆవులభారతి,ఆవుల వెంకటేశ్వర్లు, బొమ్మనరఘురెడ్డి, జగన్‌మోహన్ ొడ్డి, జి.యస్.ఆరీఫ్, అనిల్‌రెడ్డి, రామళ్లకోట శ్రీనివాసులు, బాలాజి, చక్రపాణిరెడ్డి, యల్లయ్య, రాజు, మధు, దేవరాజు పాల్గొన్నారు.

## రైతన్నా మీ కోసంతో రైతులకు మేలు



**వెల్దుర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త :** రైతన్నా మీ కోసం కార్యక్రమంతో రైతులకు మేలు జరుగుతుందని జిల్లా తెదేపా నాయకులు యం.సుబ్బరాయుడు అన్నారు.మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుబ్బరాయుడుతో పాటు పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్‌కుమార్, రైతుసేవా కేంద్రం సిబ్బంది, రైతులు హాజరయ్యారు. సుబ్బరాయుడు మాట్లాడుతూ వ్యవసాయంలో పంచసూత్రాలపై ఏడురోజుపాటు ఈ కార్యక్రమాలు నిర్వహించాలని ఏపి ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు ఇటీవలె ప్రకటించారన్నారు. తెదేపా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అన్నారు. ప్రతి రైతు ఇంటికి ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లడం జరుగుతుందన్నారు. సిఎం ప్రకటించిన పంచసూత్రాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్, రైతుసేవా కేంద్రం సిబ్బంది ప్రమీలారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రామ తారకమంత్రం భక్తిముక్తి సాధకం



**ఆస్పరి, నవంబరు 25, ప్రభాతవార్త:** రామనామ స్మరణ సకల మానవులకు రామ తారకమంత్రం భక్తిముక్తి సాధకమని తిరుమల తిరుపతి దేవస్థానములు హింధూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహాకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి కర్నూలు జిల్లా శాఖ ఆధవ్యంలో మండల పరిధిలోని కారుమంచి గ్రామంలోని శ్రీజ్యోతి మూర్తి సిద్దాశ్రమం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు ఏర్పాటు చేసిన ధార్మిక కార్యక్రమాలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతు మనందరిలో రమించే దివ్యచైతన్యమే శ్రీరామచంద్రుడిని రామనామ స్మరణ సకల మానవులకు ఇహాపరసాధకమన్నారు. ప్రసిద్ధ నాటకరంగ కళాకారులు పాయసం పెద్దరంగారెడ్డి శ్రీమద్రామాయణంలో ని అదర్శ గుణాల గురించి ప్రవచించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మప్రచార మండల సభ్యులు న్యాయ ంటి భీమిరెడ్డి, సోమేశ్వరరెడ్డి, రవిప్రకాశ్‌రెడ్డి, శివయ్య, జె.సత్యనారాయణరెడ్డి, కె.ఈరన్న, యం.తిమ్మప్ప, జయకృష్ణ, రంగస్వామి, సుధాకర్, సిద్దప్ప, భీరప్ప, రంగయ్య పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు న్యాయం చేయాలి



**నంద్యాల హాస్పటల్, నవంబరు 25, ప్రభాతవార్త:** నంద్యాల నూనెపల్లె ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద చిరు వ్యాపారాలు చేసుకొని జీవిస్తున్న వారికి న్యాయం చేయాలని కోరుతు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతు చిరువ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు. సిపిఎం పార్టీ సీనియర్ నాకులు తోటమద్దులు, శ్రీనివాసమూర్తి, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, మహమ్మద్‌గౌస్, వెంకటలింగం, టిడిపి నాయకులు మిద్దె ఉశేని, మాజీ కౌన్సి లర్ శివశంకర్‌యాదవ్, వెంటఏశ్వర్లు, మంజుల సుబ్బరాయుడు, తిమ్మయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కన్నుల పండుగగా శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ



**పత్తికొండ, నవంబరు 25, ప్రభాతవార్త :** స్తానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో కన్నుల పండుగలా శ్రీఅయ్యప్పస్వామి పడిసూజ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. కార్యాలయ ప్రాంతమంత ఆధ్యాత్మిక కాంతుల్లో మునిగిపోయింది. శ్రీఅయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమం భక్తులను అద్భుతమైన భక్తి అనుభూతికి చేరువ చేసింది. పడిపూజ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం కాశీ–శబరిమలై దేవాలయాల శైలిలో కనువిందుగా తీర్చిదిద్దారు.రంగు రంగుల పుష్పాల అలంకరణలు, దీపాలతో ప్రకాశించే మంటపం దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాలు కలిసి ప్రాంగణం మొత్తం దివ్యానుబూతిని పాలు పంచయి. భక్తుల రాకతో ఉత్సవ వాతావరణం గురుస్వాములు ఆధ్వర్యంలో సాంప్రదాయ పద్దతిలో పడిపూజ శ్రీస్వామియే శరణమయ్యప్ప అనే శరగోషతో పూజను ఘనంగా నిర్వహించారు. కూటమి పార్టీ నాయకులు, అన్ని స్థాయిల వివిధ శాఖల అధికారులు, భారీగా శ్రీఅయ్యప్పస్వామి మాలదారులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సుకోసమే రైతన్నా మీ కోసం



**తుగ్గలి,నవంబరు 25,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని వరు పంటల లాభాలు ఆర్జించి మంచి ఆదాయాన్ని పొదే దిశగా రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు తెలిపారు. మండలంలోని ముక్కెళ్ళ గ్రామంలో మంగళవారం రైతన్నా మీ కోసం కార్య క్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వం రైతులకోసం ఎలాంటి సంక్షేమ పథకాలు అందిస్తుంది వటి ప్రయోజనాలను వివరించారు. రైతులకు ప్రభుత్వం ద్వారా ఎలంటి ప్రయోజనాలు కలుగుతాయో తెలిపే కరపత్రాలను అందజేశారు. విప్లవాత్మకమార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, పిఎం కిసాన్ పథకం రూ.6 వేలు సంవత్సరానికి రూ.20 వేలు చొప్పున ఆర్థిక సహాయం ఇవ్వడం ఇవ్వడం జరిగిందన్నారు. సర్పంచ్ గౌరవ సలహాదారుడు రామచంద్ర, కొత్తూరుచక్రపాణి, పంచాయితీ కార్యదర్శి రామాంజనేయులు తోపాటు అగ్రికల్చర్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ అభివృద్ధికే రైతన్న మీ కోసం -ఏవో



**జూపాడుబంగ్లా,నవంబరు 25,ప్రభాతవార్త:** వ్యవసాయాన్నిన మరింత అభివృద్ధి చేయడం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపితం అవుతారని అందులో బాగంగా రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందనిమండల వ్యవసాయశాఖ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతు రైతులు దేశఆరోగ్య ప్రయోజనాలను కాపాడేందుకు సాంప్రదాయ వ్యవసాయంపై ఆలోచన చేయాలన్నారు. ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పించే దిశగా రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 24 నుండి 30వ తేదీ వరకు చేపట్టిందన్నారు. రైతులను కలుపుకొని రైతుల ఇళ్ళకు వెళ్లి సాగులో యాంత్రీకరణ వినియోగం వల్ల లాభం, పంట మార్పిడి, ఎరువులు అధిక వినియోగించడం వల్ల కలిగే నష్టాలు వంటి వాటిపై అవగాహాన కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామాల సర్పంచులు, వీఆర్వోలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

## రైతన్నల శ్రేయస్సే..రైతన్న మీకోసం కార్యక్రమ ముఖ్య ఉద్దేశం



**కొత్తపల్లె, నవంబరు 25, ప్రభాతవార్త:** రైతన్నల శ్రేయస్సే రైతన్న మీకోసం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తహాశీల్దార్ ఉమా రాణి, ఎంపీడీవో మేరి, మండల వ్యవసాయ అధికారి అమిరున్నీ బేగంలు అన్నారు. వారు మంగళవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల, వీ రాపురం గ్రామాల్లో రైతన్న మీకోసం అవగాహన సదస్సు నిర్వహించారు. పలు అభివృద్ధి పథకాలను వివరిస్తు కరపత్రాలు పంపిణి చేశారు. వారు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలని, రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహిస్తుందని రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం పంచ సూత్రాల విధానాన్ని అమలు చేస్తుందన్నారు. వీరాపురం గ్రామ సర్పంచ్ సరస్వతమ్మ, టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి, నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, టిడిపి నాయకులు పోత నారాయణ, జానకిరాముడు, విఆర్వో శేఖర్, అయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినీలు చట్టాల గురించి తెలుసుకోవాలి..



**ఆదోనిలీగల్, నవంబరు25, ప్రభాతవార్త;** అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని నోబుల్ ఒకేషనల్ కాలేజీలో అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఆదోని సెకండ్ అడిషనల్ సివిల్ జడ్జి సాయి శ్రీవల్లి పాల్గొని మాట్లాడారు. మహిళలు, విద్యార్థినీలు అడుగడుగునా సమస్యలకు గురవుతున్నారని, విద్యార్థినీలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఇంట్లో తల్లిదండ్రులతో గానీ, కుటుంబ సభ్యులతో గానీ, పోలీసు అధికారులతో గానీ సమస్యలను తెలియజేసి ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. మన పక్కన ఏమి జరుగుతుందో పరీక్షించుకుని మెలగాలని సూచించారు. నోబుల్ ఒకేషనల్ జూనియర్ కళాశల కరస్పాండెంట్ దేవదానం, న్యాయవాదులు శివకుమారస్వామి, బాలకృష్ణ, పూజారి ఈరన్న, త్రీటౌన్ ఎస్ఐ రామస్వామి పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య



**గోనెగండ్ల, నవంబరు 25, ప్రభాతవార్త :** గోనెగండ్ల మండలం ఎన్నెకండ్ల గ్రామానికి చెందిన సోమేశ్వరరెడ్డి(58) అనే రైతు అప్పుల బాధ తాళలేక మంగళవారం సాయంత్రం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.అందిన సమాచారం మేరకు ఎన్నెకండ్ల గ్రామానికి చెందిన సోమేశ్వరరెడ్డికి మూడు ఎకరాల భూమి,భార్య రోషమ్మ,కూతురు దీపిక ఉన్నారు. అయితే గత ఐదారేళ్లుగా తనకు ఉన్న మూడు ఎకరాల పొలంతో పాటు మరి కొంత భూమిని కౌలుకు తీసుకొని పత్తి,ఉల్లి,మిరప పంటలను సాగు చేశాడు. పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాలేదు,కుటుంబపోషణ కు పొలం పెట్టుబడులకు చేసిన అప్పులు కలిసి దాదాపు రూ.10లక్షలు అప్పు అయింది. అప్పులు ఇచ్చిన వడ్డి వ్యాపారులు అప్పుకట్టమని ఒత్తిడి చేశారు. దీంతో అప్పు ఎలా తీర్చాలి దేవుడా అంటు తలచి తనకు ఉన్న పొలంను కౌలుకు ఇచ్చి రెండేళ్ల క్రితం తాను ఎన్నెకండ్ల గ్రామం వదలి కర్నూలుకు చెరుకొని అక్కడ తాన భార్య కూరగాయాల వ్యాపారం చేసుకొని జీవనం సాగించారు. అందులోను లాభాలు రాలేదు. అక్కడ కూడా అప్పులే మిగిలాయి. దీంతో కర్నూలులో కూడా జీవనం సాగించలేక నాలుగు నెలల క్రితం భార్య రోషమ్మ సొంతూరు పెండెకల్లు చేరుకున్నారు. అక్కడ కొన్ని రోజులు ఉన్నారు. అయితే గత నాలుగు రోజుల క్రితం సోమేశ్వరరెడ్డి ఒక్కడే తన సొంత గ్రామం ఎన్నె కండ్లకు చేరుకున్నా ్నడు. అప్పులు ఎలా తీర్చాలి అని మనోవేదనకు గురై జీవితంపై విరక్తి చెంది మంగళ వారం ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటి పక్కల వారు ఎంత సేపటికి సోమేశ్వరరెడ్డి బయటకు రాకపోవడంతో తలుపులు తెరిచి చూడగా ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుసుకొని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తు ్నన్నారు.

## క్రిష్ణగిరి మండలంలో డీఈవో అకస్మిక తనిఖీలు



**కర్నూలు విద్య, నవంబరు 25, ప్రభాతవార్త:** క్రిష్ణగిరి ఏపీ మోడల్ స్కూల్, ఎమ్మార్సీ కేంద్రం, కేజీబివి పాఠశాల, ఎరుకల చెరువు ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాధికారి ఎస్ శామ్యూల్ పాల్ అకస్మిక తనిఖీలు నిర్వహించారు. డిఈవో విద్యార్థులతో సిలబస్ పూర్తి స్థితి, పాఠ్యంశాల బోధన ప్రణాళిక, గణితం, ఫిజికల్ సైన్సు, ఇంగ్లీషు ఇతర సబ్జెక్టుల్లో విద్యార్థుల ప్రగతి గురించి వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు బోధన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సాంకేతిక పద్దతులను ఉపయోగించి పాఠాలను సులభంగా అర్థమయ్యేవిధంగా బోధించాల్సిన అవసరం గురించి సూచించారు. ప్రతి విద్యార్థి ప్రగతిని పర్యవేక్షిస్తు డిసెంబరు 6 నుంచి ప్రారంభమయ్యే వందరోజుల ప్రణాళికను పకడ్బందిగా అమలుచేసి పదవతరగతిలో వందశాతం ఫలితాలు సాధించాలన్నారు. ఎమ్మార్సీ కేంద్రాన్ని సందర్శించి డిఈవో రికార్డులు, హాజరు పట్టికలను పరిశీలించారు. ఎరుకల చెరువు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేసి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. పదవతరగతి జీవశాస్త్రం, భౌతికశాస్త్రం పాఠ్యాంశాల బోధన స్థితిని తెలుసుకొని విద్యార్థులు ఎంతవరకు అర్థం చేసుకున్నారో పరిశీలించారు. రాబోయే పబ్లిక్ పరీక్షలకు ఎలా సిద్దం కావాలో సూచనలు ఇచ్చి ఇంగ్లీషు వ్యాకరణంశాలను బోధించారు.

## మహానంది క్షేత్రాభివృద్ధికి మరోదాత సహకారం



**మహానంది, నవంబరు 25, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రంలోని రాజగోపురం ముందు ఎడమవైపున ఉన్న నవ వినాయకుల వద్ద మహానంది కళావేదిక ప్రాంతంలో సుమారు రూ.30 లక్షల వ్యయంతో 150ఇన్‌టు 120 అడుగుల విస్తీర్ణంలో తాండూరు స్పెషల్ రాయితో ఫ్లోరింగ్ చేయడానికి ముందుకు వచ్చిన పోగుల మహేశ్వరరెడ్డి చంద్రశేఖరమ ్మ దంపతులు ఒప్పంద పత్రాన్ని ఆలయ కార్యనిరా ్వహణ అధికారి ఎన్ శ్రీనివాసరెడ్డికి కర్నూలులోని వారి గృహంలో అందించారు. వేదపండితులు అర్చకులు, వేదాశీర్వచనం చేసి ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు పంపిణి..



**కొలిమిగుండ్ల, నవంబరు 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బందార్లపల్లె గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అల్ట్రాటెక్ వికాస్ సిమెంట్ గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా 83 మంది విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు పంపిణి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రగుప ్త ఆధ్వర ్యంలో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు పాఠశాలలో వాటర్ సౌకర్యం ఇబ్బందిగా ఉందని బోరు రిపేరు చేయించాలని అల్ట్రా ్టటెక్ వికాస్ గోపాల్‌రెడ్డికి తెలిపారు. ఉపాధ్యాయులు శివ, ప్రసాద్, వీరేష్, భారతి, హైమావతి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బతుకు తెరువుకోసం వలస వెళ్లిన కూలీ ఇంట్లో చోరీ



**గోనెగండ్ల, నవంబరు 25, ప్రభాతవార్త :** బతుకు తెరువు కోసం వలసలు వెళ్లి కూతురు వివాహం కోసం దాచుకున్న సొమ్మును గుర్తు తెలియని దొంగలు చోరీ చేశారు.దీంతో ఆ కుటుంబం వీదుల పాలైంది. గోనెగండ్ల గ్రామంలోని లక్ష్మిపేట కాలనీకి చెందిన వద్దే రంగన్న ఇంట్లో చోరి జరిగింది.ఇంట్లో దాచుకున్న నాలుగు తులాల బంగారు,100తులాలు వెండిని దొంగలించినట్లు పోలీసులు తెలిపారు.అందిన సమాచారం మేరకు లక్ష్మిపేటకు చెందిన వద్దే రంగన్న,నాగలక్ష్మిలు కూలీపనులు చేసుకొంటు బతుకు తెరువుకోసం వలసులు వెళ్లి జీవనం సాగించేవారు.వీరి కుతూరు ఉషాకు వివాహం చేసేందుకు గాను గత 21వ తేదిన నిశ్చితార్థం చేశారు.గతంలో వలసలు వెళ్లి కూడబెట్టుకున్న సొమ్ముతో పెళ్లికి కావాల్సి న బంగారు,వెండి,కొంత డబ్బును జమ చేసుకొని ఇంట్లో దాచుకున్నారు.అయితే కూతురు ఉషా వివాహంకు డబ్బులు కావాల్సి ఉండటంతో ఈనెల 4వ తేదిన తిరుపతిలోని సిమెంట్ పనులలో పని చేసేందుకు గాను ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులు అందరు వెళ్లారు.దీన్ని గమని ంచిన గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు పగల గొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువా ను పగల గొట్టి అందులో దాచుకున్న నాలుగు తెలాలు బంగారు,100 తులాలు వెండిని దొంగలించారు.అయితే పెళ్లి దగ్గర పడుతుండటంతో రంగన్న కుటుంబసభ్యులు సోమవారం రాత్రి గోనెగండ్లకు చేరుకున్నారు.ఇంటికి చేరుకోగానే ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటం చూసి అవాక్కా య్యారు.అలాగే ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా పగలగొట్టి అందులో దాచుకున్న బంగారు,వెండి దొంగలు దోచుకెళ్లినట్లు గుర్తించారు.బతుకుతెరువు కోసం వెళ్లి కుతూరు పెళ్లి కోసం దాచుకున్న సొమ్ము చోరికి గురికావడంతో ఆకుటుంబసభ్యులు రోధనలు మిన్నంటాయి. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు భద్రతపై మోటార్ సైకిల్ ర్యాలీ

– సిఐ వెంకటేశ్వర్‌రావు

**బేతంచెర్ల, నవంబరు 25, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ అదేశాల మేరకు రోడ్డు భద్రతపై సిఐ వెంకటేశ్వర్‌రావు ఆధ్వర ్యంలో మంగళవారం బైక్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. పోలీస్ స్టేషన్ నుండి పాతబస్టాండ్ సత్రం కొత్త బస్టాండ్ మీదుగా కర్నూలు రహదారిలోని పెట్రోల్ బంకు వరకు రా ్యలీ నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డు నిబంధనల మేరకు ప్రతిఒక్కరు హెల్మెంట్ ధరించి ద్విచక్రవాహనాలు నడపాలని అలాగే ఇతర రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. లేనియెడల భారీ జరిమాన విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైట్.. రైట్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అని రూ.కోట్లు ఖర్చు పెట్టి ఏర్పాటు చేసిన యార్డులన్నీ మూతపడిపోవడం దారుణమని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ మార్కెట్ యార్డులు మూగజీవాల విక్రయాలకే పరిమితం కావడంపై అన్నదాతలు మండిపడుతున్నారు. సెస్సు ఆదాయానికి చెక్‌పోస్టులే కీలకం..! ఉమ్మడి జిల్లాలోని మార్కెట్ కమిటీల పరిధిలో ఉన్న యార్డుల్లో కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు యార్డుల్లో మాత్రమే పంట ఉత్పత్తుల క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. దీంతో ప్రభుత్వం నిర్దేశించిన సెస్సు ఆదాయాన్ని రాబట్టేందుకు కీలకంగా ఉన్న చెక్‌పోస్టులు ప్రస్తుతం అధికార నేతలు, సెక్రటరీలు, సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డుల జేబులు నింపే కేంద్రాలుగా మారాయని రైతులు ఆరోపిస్తున్నారు. 202324 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. కోట్ల సెస్సు ఆదాయాన్ని రాబట్టేందుకు ప్రభుత్వం లక్ష్యాన్ని ఇచ్చింది. వాస్తవంగా చూస్తే ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏటా ఖరీఫ్, రబీ సీజన్లు కలిపి లక్షల ఎకరాల్లో ప్రధాన పంటలు సాగవుతున్నాయి. ఈ పంట ఉత్పత్తుల విక్రయం ద్వారా ఒక శాతం మార్కెట్ ఫీజును సక్రమంగా రాబట్టగలిగితే.. దాదాపు అధికంగా రూ. కోట్ల దాకా ఆదాయాన్ని మార్కెటింగ్ శాఖ రాబట్టుకునే అవకాశం ఉంది. అయితే రూ. లక్షల సెస్సును రాబట్టేందుకు చెక్‌పోస్టులపైనే ఆధారపడాల్సిన దుస్థితి మార్కెటింగ్ శాఖకు ఏర్పడింది. కొన్ని ప్రధానమైన చెక్‌పోస్టుల్లో పెద్ద ఎత్తున జేబులు నింపుకునేందుకు అధికార నేతల కనుసన్నల్లో అధికారులు, ఇతర సిబ్బంది పని చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తుంగభద్ర చెక్‌పోస్టులో గతంలో డ్యూటీలు చేసేందుకు అధికార పార్టీ నేతలతో అదేవిధంగా ఉన్నతాధికారులకు మామూళ్లు ఇచ్చేందుకు కూడా కొంత మంది సెక్యూరిటీ గార్డులు అత్యుత్సాహం చూపారు. తమకు తుంగభద్ర చెక్‌పోస్టుల్లో సక్రమంగా డ్యూటీలు వేయడం లేదంటూ కొంత మంది సెక్యూరిటీ గార్డులు అధికారులపై దండెత్తిన సంఘటనలు ఉన్నాయి. ఈ చెక్‌పోస్టుతో పాటు ప్రధానమైన ఇతర జిల్లాలు, రాష్ట్రాల సరిహద్దున ఉన్న చెక్‌పోస్టుల్లో డ్యూటీలు చేస్తున్న సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు పెద్ద ఎత్తున ఆదాయం పొంది అక్రమ ఆస్తులు కూడబెట్టుకున్నారన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

## నంద్యాలలో మైనర్ బాలిక.. అదృశ్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** తల్లి తండ్రులు మరియు బంధువులు తీవ్ర ఆవేదన వ్యక్తం. వారం రోజులు అవుతుంది..మా అమ్మాయి ఎక్కడ ఉందో? కనీస సమాచారం పోలీసుల దగ్గర లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న తల్లి తండ్రులు..మిస్సి ంగ్ కేసులో పోలీసులు సీసీ కెమెరాల పుటేజీలు,కాల్ డేటా మరియు రూట్ మ్యాప్ క్లూస్‌లపై దృష్టి పెట్టాలంటున్న పట్టణ ప్రజలు. సీసీ కెమెరా పుటేజీలను పరిశీలిస్తున్నామంటున్న 1సిఐ సుధాకర్ రెడ్డి..బాలికను సురక్షితంగా కనుగొనేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని తెలిపిన 1టౌన్ సిఐ. శోధన చర్యలు కొనసాగు తున్నాయి.. విచారణలో ఉన్నాం..త్వరలో బాలికను కనుగొంటామని తెలిపిన నంద్యాల ఒకట పట్టణ సీఐ సుధాకర్ రెడ్డి. ఏదైనా అఘాయిత్యం జరగక ముందే మైనర్ బాలిక అదృశ్యంపై నంద్యాల జిల్లా సర్వోన్నతాధికారి (జిల్లా కలెక్టర్) మరియు జిల్లా పోలీస్ బాస్ (జిల్లా ఎస్పి) ప్రత్యేక దృష్టి సారించి,తమ అమ్మాయి ఆచూకీ కనిపెట్టి,తమకు అప్పగించాలని సహాయం కోరుతూ అభ్యర్థిస్తున్న తల్లితండ్రులు మరియు బంధువులు.

## రైతును రాజుగా చేయడమే రైతన్న మీకోసం కార్యక్రమ లక్ష్యం



**గడివేముల, నవంబరు25, ప్రభాతవార్త;** రైతును రాజుగా చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని మండల టీడీప అధ్యక్షులు పంట దిలీప్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే గౌరు చరితమ్మ ఆదేశాల మేరకు రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని దుర్వేషి గ్రామంలో నిర్వహించారు. ఈ రైతన్న మీ కోసం కార్యక్రమంలో దిలీప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రైతన్నకు లాభసాఇ వ్యవసాయమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, ఆవిధంగా ప్రణాళికలు తయారు చేసిందని, ఈ ఐదు సంవత్సరాల్లో రైతును రాజుగా చూడడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రైతులు ప్రస్తుతం చేస్తున్న పురుగు మందులు, ఎరువు మందులు వాడే వ్యవసాయం కాకుండా ప్రకృతి వ్యవసాయం చేయాలని, ఆరుతడి పంటలకు నీటి వాడకాన్ని తగ్గించి సూక్ష్మ సేద్యాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. పాడి రైతుల కోసం ప్రతి గ్రామలంఓ పశువైద్యులను ప్రభుత్వం నియమించిందని, వారి సేవలను వినియోగించుకోవాలని పంట దిలీప్‌కుమార్‌రెడ్డి తెలిపారు.పాణ్యం మార్కెట్‌యార్డు చైర్మన్ అంగజాల గీత, తిరుపాడు టీడీపీ నాయకులు గిరిబాబు, కరిమద్దెల టీడీపీ నాయకులు జయన్న, ఆళ్లగడ్డ టీడీపీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, భోగేశ్వరం చైర్మన్ కందుల శ్రీనివాసులు, కొరతమద్ది ఆచారి ఆంధ్రప్రదేశ్ టీడీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు బొల్లవరం సుభద్రమ్మ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషనరీ డైరెక్టర్ వడ్డు లక్ష్మీదేవి, దుర్వేసి గ్రామ నాయకులు కృష్ణయాదవ్, అంగజాల శ్రీను, దుర్వేసి గ్రామ వ్యవసాయ సహాయకులు పశు వైద్య సహాయకులు, దుర్వేసి గ్రామ రైతులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొలంలో విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి



**గోనెగండ్ల, నవంబరు 25, ప్రభాతవార్త :** గోనెగండ్ల మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో పొలంలో విద్యుత్ షాక్ తగిలి తీవ్రగాయాల పాలైన బస్సప్ప (45)అనే రైతు చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందిన్నట్లు పోలీసులు తెలిపారు.అందిన సమాచారం మేరకు గంజహళ్లి గ్రామానికి చెందిన బోయ బస్సప్ప కు నాలుగు ఎకరాలు భూమి,భార్య అంపమ్మ ఇద్దరు కుమారులు ఉన్నారు. మొక్కజోన్న పంటకు నీరు కట్టేందుకు ఈనెల 2వతేదిన ఉదయం పొలంకు వెళ్లాడు. అక్కడ విద్యుత్ స్థంభం దగ్గర విద్యుత్ వైర్ కింద పడి ఉండటాన్ని గమనించాడు. ప్రస్తుతం కరెంట్ లేదని తలచి విద్యుత్ ఎక్కి వైర్‌ను సరిచేందుకు పట్టు కున్నాడు. అనుకోకుండా ఆరోజు రోజు వారి సమయం కంటే రెండు గంట ముందు విద్యుత్ సరఫరా అయింది. దీంతో బస్సప్పకు విద్యుత్ షాక్ తగిలి స్థంభంపై నుంచి కింద పడ్డాడు.దీంతో రెండు చేతులు,కాళ్లకు విద్యుత్ షాక్ తగిలి తీవ్రగాయాలు అయ్యాయి. కుటుంబసభ్యులు గుర్తించి చికిత్స నిమిత ్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. ప్రవేట్ వైద్యం చేయించారు.బిల్లు ఎక్కువ కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్సపొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు.మృతుని భార్య అంపమ ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైద్యశాలలో రూ.14.6 కోట్లతో..

**కర్నూల్ హాస్పిటల్, నవంబర్ 25, ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగుల అటెండెంట్ల కోసం పవర్ గ్రిడ్ సి ఎస్ ఆర్ నిధులతో ఎ బిసిసి ఆధ్వర్యంలో నిర్మించబడనున్న 150 పడకల విశ్రాంతి సదన్ నిర్మాణ పనులపై ఈ రోజు సమీక్ష నిర్వహించినట్లు ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు తెలిపారు. రూ.14.6 కోట్ల వ్యయంతో స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సమీపంలో నిర్మితమవుతున్న ఈ జి+3 అంతస్తుల ఆధునిక వసతి భవనానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్, నమూనా డిజైన్‌లను పవర్ గ్రిడ్ అధికారులతో కలిసి పరిశీలించినట్లు చెప్పారు. మొత్తం 150 పడకలతో సింగిల్ గదులు, ట్విన్ రూములు, డార్మిటరీలు, మహిళా వసతి గదులు వంటి సౌకర్యాలు ఉండనున్నాయి. ఈ ప్రాజెక్టు 18 నెలల్లో పూర్తికానుందనీ, పూర్తయిన తర్వాత జి జి హెచ్ పరిసరాల్లో వసతి సమస్యకు ఇది శాశ్వత పరిష్కారంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సి ఎస్ ఆర్ చొరవతో కర్నూలుకు మరో ముఖ్యమైన వసతి సేవ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ శ్రీమతి సింధు సుబ్రహ్మణ్యం, పవర్ గ్రిడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మూర్తి, ఎన్ బి సి సి డిప్యూటీ జీఎం అబ్దుల్ రహీమ్, ఆర్కిటెక్ట్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యను ఉచితంగా పొందాలని.. కోటి సంతకాల కార్యక్రమం..!

**కర్నూలు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త :** ధర్మపేట 47వ వార్డు లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ ఎస్.వి. మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వైద్య విద్యను ప్రైవేటు చేతుల్లోకి వెళ్లకుండా కాపాడేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గరీబ్ పిల్లలకు కూడా డాక్టర్ కావాలన్న కల ఉండాలి. విద్య పైసా దోపిడీగా మారకూడదు. కూటమి ప్రభుత్వం వైద్య విద్యను దూరం చేయాలనే దురుద్దేశంతో ఉందని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు చేసేంతవరకు అందరం కలిసికట్టుగా పోరాడాలని తెలిపారు. ప్రజల హక్కుల కోసం వైసిపి పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. 47వ వార్డు నాయకులు, కార్పొరేటర్లు, వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో.. యాక్సిడెంట్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం బోడబండ గ్రామం వద్ద రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఇద్దరిని ఒక కారు వేగంగా వచ్చి ఢీ కొట్టింది. వడ్డే కేశన్న అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. అయితే స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం సదరు కారు ఆదోని పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త, కమలం పార్టీ నేత కు చెందినదిగా గుర్తించారు. కారుపై బీమాస్ అనే పేరు ఉన్నట్లు చెబుతున్నారు. అయితే ఇందులో మరో ఆసక్తికర విశేషం ఏమంటే ఆ కారును అప్పుడు నడుపుతున్నది కమలం పార్టీ జిల్లా అధ్యక్షుడు అని చెబుతున్నారు. అంతేగాక సదరు అధ్యక్షుడుతో పాటు ఆదోని పట్టణానికి చెందిన సదరు ప్రముఖ వ్యాపారవేత్త కూడా ఉన్నట్లు చర్చ జరుగుతుంది. కాగా రాజకీయాల్లో దశాబ్దాల చరిత్ర కలిగిన సదరు జిల్లా నాయకుడు కానీ, సదరు వ్యాపారవేత్తగాని ప్రమాదం జరిగిన వెంటనే దెబ్బతిన్న వారి పరిస్థితి ఎలా ఉందని చూడ్డటము, గాయాలతో ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించడం లాంటి పనులు చేయాలి. అలా చేస్తేనే వారి స్థాయికి తగ్గట్టుగా ఉంటుంది. కానీ వారు అక్కడి నుంచి పారిపోయారని సమాచారం. అందుకు కారణం మద్యం మత్తులో ఉండడమేనని తెలుస్తోంది. మద్యం మత్తులో ఉండి యాక్సిడెంట్ చేస్తే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి. అందుకుగాను వారు అక్కడి నుంచి పారిపోయినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై ఎమ్మిగనూరు రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి సమీక్షిస్తున్నారు. ఆక్సిడెంట్ చేసిన నేతలు కేసు తారుమారు చేసేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. ఏది ఏమైనా జరిగిన ప్రమాదంపై బాధ్యతగా సదరు నాయకులు పోలీసులకు లొంగిపోతే వారి స్థాయికి తగ్గట్టు ఉంటుంది. అంతేగాక వారికి ఉన్న అధికారాన్ని దుర్వినియోగం చేసి కేసును తారుమారు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది.

# రైతన్న సమస్యల పరిష్కారం కొరకే రైతన్నా మీ కోసం-ఎం.పి

– ఉల్లి గడ్డకు ఉర్లగడ్డకు తేడా తెలియకుండానే పాలన చేసిన జగన్

**నందికొట్కూరు,నవంబరు 25,ప్రభాతవార్త:** రైతన్న సమస్యల పరిష్కారం కొరకే రాష్ట్ర ప్రభుత ్వం రైతన్నా మీ కోసం కార్యక్రమం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎం.పి. మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ, పి.ఎం.కిసాన్ నిధులు ఇటీవలే విడుదల చేసింది. దీనిపై లబ్ది దారులకు మంజూరు పత్రాలు అందజేసి వారి సమస్యలు తెలుసుకేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని జగన్‌మోహన్‌రెడ్డి విమర్శడం సరికాదన్నారు. ఉల్లి గడ్డకు ఉర్లగడ్డకు తేడా తెలియకుండానే పాలన చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూటమి ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న కార్యక్రమాలను చూచి ఓర్వలేక పోతున్నారన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు, ఉల్లి రైతులను ఆదుకునే విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళామని త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని ఎం.పి. తెలిపారు. నాగటూరు లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్లు పోయాయని ఆదుకోవాలని రైతులు ఎం.పి.దృష్టికి తీసుకుపోవడంతో ఆమె స్పందిస్తూ రైతుల కోసం నాగటూరు లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్ల ఏర్పాటుకు ఎం.పి.నిధుల నుండి రూ.18 లక్షలు మంజూరు చేయడం జరిగిందని నేడో రేపో వస్తాయని ఇకపై లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద మోటార్లు పోకుండా చూచుకోవలసిన భాధ్యత రైతులదేనని, అక్కడ సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన వినతి పత్రాలను ఎం.పి.స్వీకరించారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, రైల్వే జోనల్ వినియోగదారులసలహా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, కౌన్సిలర్లు చాంద్‌బాష, లాలుప్రసాద్, టిడిపి నాయకులు పల్లె రఘురామిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,



## నిరుపేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణి





**ఆత్మకూరు, నవంబర్ 25, ప్రభాతవార్త :** గ్రామీణ వెనుకబడిన విద్యార్థులకు సైకిళ్లు అందజేయడం వలన విద్యాభివృద్ధికి తోడ్పాడుతుందని ఫాదర్ సురేష్, వెంకటాపురం గ్రామ సర్పంచ్ మహనంది గంగాదేవి, ప్రధానోపాధ్యాయురాలు లలిత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుపేద గ్రామీణ విద్యార్థినీలు 20మందికి హైదరాబాద్‌కు చెందిన డివైన్ వర్డ్ సోషల్ సర్వీసు సొసైటి సంస్థ రెవరెండ్ ఫాదర్ సురేష్ కొత్త సైకిళ్ల పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన గిరిజన ప్రాంత విద్యార్థినులకు సైకిళ్లను అందజేయడం వలన పాఠశాలలో డ్రాప్ అవుట్ శాతం తగ్గుతుందని బాలికల విద్య అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటి కో ఆప్టేట్ మెంబర్ స్థలదాత మహనంది రాజేంద్రారెడ్డి, పాఠశాల విద్యా కమిటి చైర్మన్ ఏర్వా రమణారెడ్డి, కమిటి సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వెంకటరమణ, గాలిబ్, పుష్పలత, దాసు, స్నేహలత, వలిబాష, శోభన్ బాబు నాయక్, మంజువాణి, పద్మావతి, కృష్ణుడు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన



**నంద్యాల, నవంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షారాణ్ అదేశాల మేరకు ఏఎస్పీ ఎం జావలి సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లిఖార్జున గుప్తా ఆధ్వర్యంలో రామకృష్ణ డిగ్రీ కళాశాలలో రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. హెల్మెంట్ వినియోగం, మద్యం తాగి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తు డ్రైవింగ్ వాహనాల్లో అతిగా లోడ్ వేయడం, ట్రిపుల్ రైడింగ్ వ్యవతిరేక దశలో డ్రైవింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలు, ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్ ప్రాధాన్యం ప్రమాద బాధితులకు సహాయం చేసే వారికి సంరక్షణ కల్పించే గుడ్ సమారిటన్ చట్టం గురించి వివరించారు. రోడ్డు నిబంధనలు, ఉల్లంఘనల ప్రభావాలను కూడ తెలియజేశారు. విద్యార్థులకు విడియోపోస్టర్ ప్రదర్శించి రోడ్డు భద్రతపై స్పష్టమైన సమాచారం అందించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సమాజంలో రోడ్డు భద్రత సందేశాన్ని పంచాలని విద్యార్థులకు ప్రోత్సహించారు.

## పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాదించాలి..!

**క్రిష్ణగిరి, నవంబర్ 25, ప్రభాతవార్త :** త్వరలో జరుగబోవు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాదించేలాగ కృషిచేయాలని ఉపాద్యాయులకు జిల్లా విద్యాదికారి శ్యామ్యూల్‌పాల్ అన్నారు.మంగళవా రం రోజు క్రిష్ణగిరి మండలంలో మోడల్‌స్కూల్,కస్తూరిబా పాఠశాల,ఎరుకలచెర్వు ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనీఖీ చేశారు. ఆయన ప్రదానోపాద్యాయులు, ఉపాద్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోదన చేయాలన్నారుత్వరలో జరగబోవు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం ఫలితాలు సాదించాలన్నారు. ఇంతవరకు ఎన్ని పాఠ్యాంశములు భోదించాలరని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారుగణితం, ఫిజికల్‌సైన్సు, ఇంగ్లీసు పాఠ్యాంశములపై ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలకు బోదించాల న్నారు.అనంతరం మద్యాహ్నబోజనంను పరిశీలించారు.మంచి నాణ్యమైన బోజనం అంది ంచాలన్నారు.అనంతరం యం.ఆర్.సి కార్యలయంలో రికార్డులను పరిశీలించారు.యం.ఇ.ఓ హాజరు విదానం సక్రమంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.పేసియల్ రికగ్నిషన్ యాప్ ద్వార హాజరు నమోదు చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా పాఠశాలల ప్రదానోపాద్యాయులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## పెద్దకడుబూరులోని ఆయిల్ పామ్ తోటను సందర్శించిన ఇండోనేషియా శాస్త్రవేత్తలు



**పెద్దకడబూరు, నవంబర్ 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలోని టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి ఆయిల్ పామ్ తోటను కంపెనీ నుండి ఇండోనేషియా శాస్త్రవేత్త శ్రీ విజయన్, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆదిత్య మంగళవారం సందర్శించారు రైతులకు పామాయిల్ తోటల సాగు పైన సూచనలు సలహాలను ఇచ్చారు అతి తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడిని ఇచ్చే పంట ఆయిల్ పామ్ పంట మరియు ఉద్యాన శాఖ నుంచి 100 సబ్సిడీతో మొక్కలు ఇవ్వడంతో పాటు, నాలుగు సంవత్సరాల పాటు మెయింటెనెన్స్ ఖర్చుకై తోడ్పాటు ఉందని పేర్కొన్నారు. ఈ ఆయిల్ పామ్ పంట సాగును చేపట్టదలచిన రైతులు మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని పేర్కొన్నారు. పెద్దకడబూరు మండలం టిడిపి నాయకుడు రమాకాంత్ రెడ్డి, శశిరేఖ మండల ఉద్యాన శాఖ అధికారి అపర్ణ, వ్యవసాయశాఖ అధికారి సుచరిత, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సుమంత్ పాల్, ఫీల్డ్ ఆఫీసర్స్ నాగరాజు, బడెప్ప,గాదిలింగ, రైతులు పాల్గొన్నారు

## ఎస్టీయూ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా సి.సుంకన్న



**ఆదోని, నవంబర్ 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు కర్నూలు జిల్లా శాఖ నూతన జిల్లా కార్యవర్గంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎం చిన్న సుంకన్నకి ఆదోని మరియు కౌతాళం మండల శాఖల పక్షాన అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అలాగే ఎంసీ సుంకన్న మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనందుకు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

## మోడల్‌స్కూల్‌లో విద్యార్థులతో నమూన ఎన్నికలు..



**కోసిగి, నవంబరు 25, ప్రభాతవార్త :** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కోసిగిలోని ఏపి మోడల్ స్కూల్ నందు విద్యార్థుల చేత నమూనా ఎన్నికలను ఉపాధ్యాయులు నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా మంగళవారం నమూనా ఎన్నికలను ఎంతో ఉత్సాహంగా కట్టుదిట్టంగా చేపట్టారు.. ముఖ్యంగా తమ భవిష్యత్తు నాయకుడిని ఎన్నుకునేందుకు విద్యార్థులు తమ విద్యార్థి దశ నుండే నాయకుడి ఎలా ఎన్నుకోవాలో తెలియజేసే ఎని ్నకలను చేపట్టారు. అంతేకాక నాయకత్వ విలువలు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేలామాక్ ఎని ్నకలు జరిపించారు. ఆధ్యాపకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ మాక్ ఎన్నికలకు సంబంధించి పాఠశాలలో రకరకాలుగాఅలకరణ చేపట్టారు..భారతదేశ ముఖ చిత్రం, రంగురంగుల చిత్రలేఖనం, ముగ్గులతో పాటు ఓటును ఎలా వేయాలో ఎక్కడవేయాలో, బ్యాలెట్ బాక్సులను సిద్దం చేసి ఈ కార్యక్రమాన్ని చేపటా ్టరు. బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని మానవవిలువలను తెలుపుతూ నాయకుడిని ఓటు ద్వారా ఎలా ఎన్నుకోవాలో తెలియజేసారు. ఉపాధ్యాయ బృందయ పాల్గొన్నారు..

## గ్రామాలను కలపాలని ఎంపీకి వినతి



**హొళగుంద, నవంబరు25, ప్రభాతవార్త;** నియోజక వర్గకేంద్రమైన ఆలూరుకు వచ్చిన ఎంపీ బస్తిపాటి నాగరాజును మంగళవారం హొళగుంద మండలంలోని ఎం.డి.హళ్లి సర్పంచ్ సుధాకర్, గజ్జహళ్లి సర్పంచ్ గిరిమల్ల, వందవాగిలి సర్పంచ్ శేషన్న, పెద్దగొనేహాల్ వైస్ సర్పంచ్ వెంకటరాముడు, గజ్జహళ్లి పూజారి రామలింగ, గజ్జహళ్లి బీజేపీ నాయకుడు రామలింగ, ఇంగళదహాల్ బసవరాజు, ఎం.డి.హళ్లి నాగరాజు, దాసప్ప తదితరులు కలిశారు.హొళగుంద మండలంలోని ఇంగళదహాల్, పెద్దగొనేహాల్, ఎం.డి.హళ్లి, వందవాగిలి, గజ్జహళ్లి గ్రామాలను కొత్తగా మండలకేంద్రంగా ఏర్పడుతున్న పెద్దహరివాణం గ్రామంలోకి కలపాలని విన్నవించారు. పెద్దహరివాణం మండలమైతే కేవలం అన్ని గ్రామాలకు 6 కి.మీ. లోపు ఉంటుందని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు ఎంపీ సానుకూలంగా స్పందించి, ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు.

## రైతుల సంక్షేమం కోసమే రైతన్న మీకోసం



**హాలహర్వి, నవంబరు25, ప్రభాతవార్త;** రైతుల కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ వివరాలను తెలుసుకోవడానికి రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి (ఏఓ) జిలానీబాషా అన్నారు. రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం గూళ్యం గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతులకు అన్నదాత సుఖీభవ, సబ్సిడీ వ్యవసాయ పరికరాలు అందుతున్నాయా లేదానని అడిగి తెలుసుకున్నారు. రైతులు రబీ సీజన్‌లో సాగుచేసిన పంటలను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు, రైతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట

**దేవనకొండ, నవంబరు25, ప్రభాతవార్త;**



రైతులకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని టీడీపీ నాయకుడు కప్పట్రాళ్ల మల్లికార్జున పేర్కొన్నారు. మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో మంగళవారం కూటమి ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీడీపీ పార్టీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు పెద్దపీట వేస్తూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు సాయం, డ్రిప్ ఇరిగేషన్, గోకులం షెడ్లు, హార్టికల్చర్ రైతులకు ప్యాక్ హౌస్, అంతేగాకుండా రైతుల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం చూపేందుకు గానూ సీఎం చంద్రబాబునాయుడు సోమవారం నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహిస్తోందన్నారు. ఏడు రోజులపాటు రైతుసేవా కేంద్రాన్ని యూనిట్‌గా తీసుకుని 24 నుంచి 29వ తేదీ వరకు రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రతిరైతు ఇంటికి వెళ్లి ప్రత్యక్ష పరామర్శ చేపడతారన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగన్న, గ్రామ రైతులు గంగన్న, గొర్ల సుంకన్న, రవికుమార్, రంగన్న, మద్దిలేటి, రాముడు, సుంకన్న, నాగరాజు పాల్గొన్నారు.

## వీధి కుక్కల బారి నుంచి రక్షణ కల్పించండి



**కొత్తపల్లె, నవంబరు 25, ప్రభాతవార్తః** కొత్తపల్లి మండలంలో వీధి కుక్కలు ప్రజలపైన, పశువుల పైన దాడిచేస్తున్నాయి. కుక్కల దాడికి గురైన పశువులు రాబిన్ వ్యాధి సోకి చనిపోతున్నాయని అధికారులు వీధి కుక్కల బారి నుండి ప్రజలకు, పశువులకు రక్షణ కల్పించ చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసురత్నం, మండల కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు లింగాపురం, శివపురం, గోకవరం, సింగరాజుపల్లె తదితర గ్రామాల్లో వీధి కుక్కల గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ ద్విచక్రవాహనదారులపై ఒంటరిగా వెళ్తున్న మహిళలపై చిన్న పిల్లలపై దాడిచేసి గాయపరుస్తున్నాయి. సింగరాజుపల్లెలో కుక్కలదాడికి గురై ఎద్దులు, ఆవులు, బ ర్రెలు మృతిచెందాయన్నారు. కుమ్మరి వెంకటస్వామికి చెందిన రూ.70 వేలు విలువచేసే ఎద్దు, నక్క రమేష్‌కు చెందిన పాలిచ్చే బర్రె, నక్క దావీదుకు చెందిన బర్రె దూడ కుక్క కాటుకు గురై గతంలో మృతిచెందాయన్నారు. మంగళవారం యోహానుకు చెందిన ఆవు కుక్క కాటుకు గురై రాబిన్ వ్యాధి చెందిందని తెలిపారు. రాబిన్ వ్యాధి నివారణ కోసం పశువులకు వా ్యక్సిన్లు వేయించినప్పటికి పశువులు చనిపోతున్నాయని పంచాయితీ అధికారులు వీధి కుక్కల నుండి ప్రజలను, పశువులను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## భూసార పరీక్ష ఫలితాల అధారంగా ఎరువులు వాడాలి



**మహానంది, నవంబరు 25, ప్రభాతవార్తః** భూసారా పరీక్ష ఫలితాల అధారంగా ఎరువులు వాడాలని నంద్యాల జిల్లా వనరుల కేంద్రం డిడిఏ మద్దిలేటి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని మోడల్‌స్కూల్ విద్యార్థులకు భూసార ఆరోగ్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలన్నారు. నేల ఆరోగ్యం పెంచుకోవడానికి సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు విరివిగా వాడాలని తెలిపారు. భూసార పరీక్ష ఫలితాల అధారంగా ఎరువులు వాడటం ద్వారా వ్యవసాయంలో ఖర్చును తగ్గించుకోవచ్చన్నారు. నేల కాలుష్యాన్ని, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవడం ద్వారా మానవాలి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. బిటిఎం ఉమామహేశ్వరీ, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగ సమానత్వంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం



**పాములపాడు, నవంబరు 25, ప్రభాతవార్తః** లింగ వివక్ష లేకుండా లింగ సమానత్వంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని తహశీలా ్దర్ సుభద్రమ్మ, ఎస్ఐ సురేష్‌బాబు, వయోజన విద్య జిల్లా సూపర్‌వైజర్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పాములపాడు వెలుగు కారా ్యలయం నందు ధనలక్ష్మీ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జాతీయ ప్రచారం లింగసమానత్వం కార్యక్రమాన్ని ఏపీఎం ఉమా మహేశ్వరీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్, ఎస్ఐలు మాట్లాడుతూ లింగ వివక్ష, లింగ సమానత్వంపై అవగాహన కలి ్పంచారు. తల్లిదండ్రులు అడ, మగ తేడా లేకుండా చిన్నప్పటి నుంచే అడపిల్లలు వివక్షతకు గురికాకుండా అన్నిరంగాల్లో సమానంగా పెంచాలని సూచించారు. యుక్త వయసులో ఉన్న వారు 13 నుంచి 19 యుక్తవయస్సులో ఉన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించకుంటే పిల్లలు చెడు మార్గంలో వెళ్లెపరిస్థితి ఉందన్నారు. ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా సెల్‌ఫోన్ వాడకం పట్ల పిల్లలపై జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం పొదపు మహిళలతో లింగసమానత్వంపై ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వెలుగు సీసీలు కృష్ణారెడ్డి, గాంధీలు పాల్గొన్నారు.

## క్రీడాకారులు చదువుతో పాటు క్రీడలో రాణించాలి



**ఆత్మకూరు, నవంబర్ 25, ప్రభాతవార్త:** క్రీడాకారులకు అన్ని విదాలుగా సహకరిస్తానని శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఖోఖో క్రీడలో రాష్ట్రస్థాయిలో వెళ్లబోతున్న ఖోఖో బాలబాలికల జట్లకు అభినందనలు తెలిపారు. మాట్లాడుతూ గత 10 రోజులుగా శిక్షణ తీసుకొనే క్రీడాకారులకు అన్ని విదాలుగా సహకరిస్తున్నామని రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా ఇండోర్ స్టేడియంలో ఫ్లడ్ లైట్‌లు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. శిక్షణ ఇచ్చే ఖోఖో శిక్షకుల మెహబుబ్‌ను అభినందించారు. క్రీడాకారులకు జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా చేసే అహర్నిశలు కష్టపడుతున్న ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, నిమి.కృష్ణయాదవ్‌లను అభినందించారు. స్టేడియంలో హాస్టల్ వసతి ఏర్పాటు చేశామని, ఒంగోలు గౌతమి పౌండేషన్ చైర్మన్ అంకయ్య చౌదరి బోజన వసతి ఏర్పాటు చేయడం గర్వించదగ విషయమన్నారు. స్పోర్ట్స్‌క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి రథోత్సవం సంధర్భంగా కబడ్డీ పోటీలు



**ఆలూరు, నవంబరు 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో వెలసిన శ్రీచెన్నకేశ్వస్వామి రథోత ్సవాన్ని పురస్కారించుకొని పటేల్ యాదవ్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లుగా గ్రామ పెద్దలు తెలిపారు. మంగళవారం కబడ్డీ పోటీలను గ్రామ పెద్దలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. శ్రీచెన్నకేశవ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. పోటీలో పాల్గొనే జట్ల కోసం ఆకర్షణీయమైన బహుమతులను కూడా ప్రకటించారు. ప్రథమ బహుమతిగా రూ.30 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.20 వేలు, తృతీయ బహుమతిగారూ.10 వేలు నగదు పురస్కారాలు ఇస్తున్నట్లు వారు తెలిపారు. అదనంగా ప్రతిభ కనపరిచిన ఆటగాళ్ళకు బెస్ట్ ప్లేయర్ ప్రత్యేక బహుమతులు కూడా అంధించనున్నట్లు నిర్వాహాకులు తెలిపారు. రథోత్సవ వేడుకలతో పాటు జరుగుతున్న ఈ క్రీడా కార్యక్రమాలు గ్రామంలోపండుగ వాతావరణాన్ని నింపాయి. ప్రతి సంవత్సరం గ్రామ క్రీ పారంపర్యాన్ని మరింత బలపర్చడమే తమ లక్ష్యని గ్రామ పెద్దలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో అన్నదాతలకు పెద్దపీర



**వెలుగోడు, నవంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్నదాతలకు కూటమి ప్రభుత్వం పెద్దపీత వేసిందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అబ్దుల్లాపురం గ్రామంలో అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ది పొందిన అన్నదాతలకు లబ్ది మంజూరు పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతు ఇంకా ఎవరైనా రైతులు అర్హులుగా ఉండి అన్నదాత సుఖీభవ లబ్దిపొందకుంటే వారి సమస్య పరిష్కారించి లబ్ది పొందేలా చూడాలని మండల అధికారులను ఆదేశించారు.తహాసిల్దార్ శ్రీనువాసులుగౌడ్, ఎంపిడివో మధుసూధన్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారిని స్వాతి, టిడిపి మండల అధ్యక్షుడు ముల్లా అబ్దుల్ కలాం, డాక్టర్.జాకీర్ హుస్సేన్, రఘుస్వామిరెడ్డి, అబ్దుల్లాపురం భాష, ఎన్.వి.కృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 27న వివిధ కేసులలో పట్టుబడిన వాహానాలు వేలం

**నందికొట్కూరు, నవంబరు 25, ప్రభాతవార్త:** జిల్లా ఎక్స్‌సైజ్ శాఖ ఉన్నతాధికారుల అదేశాల మేరకు నందికొట్కూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడి సీజ్ అయిన వాహానాలను(07) ఈ నెల 27న వేలం వేయడం జరుగుతుందని ప్రొహిబిసన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు నంద్యాల జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాముడు ఆధ్వర్యంలో నందికొట్కూరు ఎక్సైజ్ స్టేషన్ ఆవరణంలో 27న ఉదయం 10 గంటలకు బహిరంగా వేలం వేయబడుతుందని సి.ఐ.తెలిపారు. కావున ఔత్సాహికులు ప్రభుత్వ నిభంధనల మేరకు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొన వచ్చని ఆయన తెలిపారు.

## అమ్మవారి ఆలయగోపుర నిర్మాణానికి శంకుస్థాపన



**నందవరం, నవంబరు 25, ప్రభాతవార్తః** నందవరం గ్రామంలో వెలసినటువంటి శ్రీమాత బంగారం అవ్వ దేవాలయ గోపుర నిర్మాణం కొరకు గ్రామ ఆలయ కమిటీ పెద్దలు శంకుస్థాపన చేపట్టారు. మంగళవారం పురోహితులు సుగురు గోపాల్ స్వామి, గోపుర నిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఆలయ కమిటీ పెద్దలు మాట్లాడుతూ గోపుర నిర్మాణానికి రూ.15 లక్షలు అవుతుందన్నారు. అమ్మవారి దేవానికి వచ్చేదారిలో కుమ్మరి వీది వద్ద ఇదివరకే ముఖద్వారం నిర్మించడం జరిగిందనా ్నరు. గోపుర నిర్మాణానికి గ్రామ హిందూ బంధువులందరు కలిసి అమ్మవారికి విరాళాల రూపం అందించి ప్రతిఒక్కరు అమ్మవారి ఆశీర్వదం పొందాలన్నారు. ఆలయ పూజారి సంజీవనాయుడు, ఆలయ పెద్దలు దేవుళ్ళ పెద్ద రామన్న, చుక్క మల్లేష్, ఒంటెద్దు మల్లేష్, లింగమూర్తి, వీరేష్, గడ్డం చిన ్నరాముడు, రాజోలి భీమశేఖర్, బండెడ్డి రాజు, పూజారి బంగారి, దండు నాగరాజు, రాజోలి నాగేష్, గంటెప్ప, గుడిసే రాముడు, గడ్డం నాగప్ప, మాలే గురు రాజ్, వడ్డె గోపాల్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో రైతన్న మీకోసం



**రుద్రవరం, నవంబరు 25, ప్రభాతవార్తః** మండలంలోని చిన్న కంబలూరు, యల్లావత్తుల, కోటకొండ గ్రామాల్లో రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని ఎంపిడిఓ భాగ్యలక్ష్మీ, వ్యవసాయ అధికారి సుమతి మంగళశారం అకస్మిక తనిఖీ చేశారు. ఎంపిడివో భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి ప్రతి రైతు వివరాలు నమోదుచేయాలని రైతులకు కావాల్సిన వ వ్యవసాయ పరికరాలు, డ్రిప్‌ల కొరకు పోర్టల్‌లో నమోదు చేయాలని వ్యవసాయ సిబ్బందికి సూచించారు. సిబ్బంది రైతుల అభివృద్ధికి తోడ్పా ్డాలని అన్నారు. వ్యవసాయ విస్తరణాధికారులు రాజు, విఆర్వోలు , కోటకొండ గ్రామ టిడిపి మాజీ ఎంపిటిసి జంగటి రాజు యాదవ్, విఆర్వోలు నారాయణ, గురుస్వామి, పంచాయితీ సెక్రెటరీలు నరసింహావర్మ, పాములేటి, అరవింద్ నాయక్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## పంచసూత్రాలతో రైతుల అభివృద్ధి



**బండిఆత్మకూరు, నవంబరు 25, ప్రభాతవార్తః** బండిఆత్మకూరు మండలంలో చేపట్టిన ఇంటింటా సర్వే ప్రక్రియను పకడ ్బందిగా చేపట్టాలని వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ తెలిపారు. మండలంలో జరుగుతున్న సర్వే ప్రక్రియను తమశీల్దార్ పద్మావతి, ఎంపిడిఓ గాయత్రి పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ అనుబంధ సిబ్బంది ప్రతిరోజు 30 ఇళ్లు, 90 రైతు కుటుంబాలను కలిసి అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం నిర్దేశించిన ఐదు సూత్రాలు, నీటి భద్రత, డిమాండ్ అధారిత పంటలు, వ్యవసాయ సాంకేతికత, ఆహారశుద్ధి, ప్రభుత్వ మద్దతు ధర, గురించి రైతులకు వివరించడం ఏపీఎంఎస్ యాప్ నందు జియోఫెన్సింగ్ ద్వారా పకడ ్బందిగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. రానున్న రబీ 2025-26కు వ్యవసాయ కార్యచరణ ప్రణాళిక తయారికి రైతుల అభిప్రాయాలు తెలపాలని వారు కోరారు. మొదటిరోజు 13 రైతు సేవా కేంద్రాల్లో 1388 మంది రైతుల ఇంటింటి సర్వే పూర్తిచేశామన్నారు. అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం చేయూత ఇవ్వడం జరుగుతుందన్నారు. బండిఆత్మకూరు మండల వెటర్నరీ వైద్యులు అనుషా, వ్యవసాయ విస్తరణాధికారి సింధు, విఆర్వో నాగార్జున, పంచాయితీ కార్యదర్శి అక్బర్, గ్రామ టీడీపీ నాయకులు బైరెడ్డి లక్ష్మీరెడ్డి, అంజద్ అలీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఓబుల్‌రెడ్డి, బైరెడ్డి మధుసూధన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు జాకీర్ ఖాన్ పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల కొరకు ఉచిత సహాయ ఉపకరణాల నిర్ధారణ పరీక్ష శిబిరం



**నందికొట్కూరు,నవంబరు 25,ప్రభాతవార్త:** స్థానిక సిఎస్ఐ పాఠశాలలో మంగళవారం నియోజకవర్గంలోని నందికొట్కూరు, పగిడ్యాల, గడివేముల, మిడుతూరు, జూపాడుబంగ్లా మండలాలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కావలసినటు వంటి ట్రై సైకిళ్ళు, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు,మనోవైకల్యం, కలిగిన పిల్లలకు భోధనా సామాగ్రి, అంధత్వం కలిగిన బ్రైయిలీ కిట్టుసమకూర్చడానికి అలింకో నుండి వచ్చిన డాక్టర్లు కుమారి శైలజ, తివారి ద్వారా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. సిఎస్ఐ పాఠశాల యాజమాన్యం ఫాస్టర్ రెవరెండ్ అబ్రహం ప్రేమ్‌చంద్ మాట్లాడుతు ఇలాంటి దివ్యాంగ పిల్లలకు ప్రభుత్వం చేయూతనంధించి వారికి కావలసిన సహాయ ఉపకరణాలు ఇవ్వడం చాల మంచి విషయమని ఆయన తెలిపారు. జిల్లా విలీన విద్య సమన్వయకర్త ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతు ప్రత్యే అవసరాలు గల పిల్లలకు అవసరమైన అలవెన్సులు, శస్త్ర చికిత్సలు ఉచిత సహాయ ఉపకరణాలుప్రభుత్వం అందరికి ఉచితంగా అంధించడం జరుగుతుందన్నారు. ప్రతి మండల్లంఓ ఒక భవిత ఏర్పాటు చేయాలని ఎంఈవో తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కానుక ద్వారా మూడు జతల సమదుస్తులువారికి ఆత్మస్థైర్యాన్ని, మనోధైర్యాన్ని కల్పించేటటువంటి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ఆటల పోటీలను కూడా నిర్వహించి వారిలోని నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వాలు అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని తెలిపారు. జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాల సమన్వయకర్త ఎండీ ప్రసన్న కుమార్ మాట్లాడుతు ప్రతి ఒక్క పిల్లవాడు బడి బయట ఉండకుండా బడిలోనే ఉండాలని, దివ్యాంగ పిల్లలు సైతం పాఠశాలలో నమోదు చేసి వారికి అమవసరమైనసహాయ సదుపాయాలు అంధించాలని, ఆ విధంగా ప్రభుత్వాలు వారి కొరకు ప్రత్యేకమైన ప్రభుత్వ పథకాలు ప్రత్యేక అలవెన్సులు ఇవ్వడం జరగుతుందని ఆయన తెలిపారు. నందికొట్కూరు మండల విద్యాధికారి రామిరెడ్డి, పగిడ్యాల మండల విద్యాధికారి పి.సుభాన్, సిఎస్ఐ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.కత్నస్వామి,ఐడిఎస్ఎస్ స్కూల్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల నుండి వచ్చిన పిల్లల్ల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జమ్ములమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**బండిఆత్మకూరు, నవంబరు 25, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని కాకనూరు గ్రామానికి చెందిన ప్రముఖ వైసీపీ నాయకులు, జిల్లా గొర్రెల పెంపకం అధ్యక్షులు సుబ్బయ్య యాదవ్ నూతన గృహప్రవేశం సందర ్బంగా జమ్ములమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర ్బంగా సబ్బయ్యయాదవ్ కుటుంబ సభ్యులు, సుబ్బయ్యయాదవ్ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మండల మాజీ వైసీపీ కనీ ్వనర్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర గొర్రెలపెంపకం కమిటీ సభ్యులు మరియు యాదవ సంఘం నాయకులు సతీష్‌యాదవ్, సుబ్బయ్య యాదవ్, రామాపురం కోటేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయం కాంగ్రెస్ ఇంచార్జ్ రేసులో కంబదహాల్ గోవర్ధన్ రెడ్డి

**: కాంగ్రెస్ అధిష్టానం నుండి పిలుపు ..!**

**పెద్దకడబూరు నవంబర్ 25 ప్రభాతవార్త :**
స్థానిక సంస్థలు ఎన్నికలు సమీపిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు నియోజకవర్గాలకు కొత్త ఇన్చార్జిలను నియమించేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్న కోసిగి మురళి దొర రాజీనామా చేయడంతో మంత్రాలయం కాంగ్రెస్ ఇంచార్జిగా కొత్త వారిని నియమించేందుకు పలువురు కాంగ్రెస్ నాయకుల పేర్లను అధిష్టానం పెద్దలు పరిశీలిస్తున్నట్లు సమాచారం గత అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రాలయం కాంగ్రెస్ టికెట్ కోసం పెద్దకడబూరు మండలం కంబదహాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు రెడ్డి గోవర్ధన్ రెడ్డిని తీవ్రంగా ప్రయత్నించారు చివరి నిమిషంలో టికెట్ కోసిగి మురళి దొరకు కేటాయించారు గోవర్ధన్ రెడ్డి కి



రఘువీర్ రెడ్డి పిసిసి అధ్యక్షులు షర్మిల రెడ్డి మరి కొంతమంది కాంగ్రెస్ పెద్దలతో పరిచయం ఉండడంతో మంత్రాలయం కాంగ్రెస్ ఇన్చార్జిగా రెడ్డి గోవర్ధన్ రెడ్డి రేస్ లో ఉన్నట్లు కాంగ్రెస్ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు కాంగ్రెస్ ఇంచార్జి విషయమై గోవర్ధన్ రెడ్డితో కాంగ్రెస్ పెద్దలు మాట్లాడుతున్నట్లు తెలిసింది గత ఎన్నికల ముందు పెద్దకడబూరు కోసిగి కౌతాళం మంత్రాలయం మండలాల్లో కాంగ్రెస్ అభిమానులు పార్టీ కోసం పనిచేయడానికి వచ్చినా కాంగ్రెస్ నాయకులనుండి సరైన సహకారం అందలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి సరైన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా వస్తే చాలామంది కాంగ్రెస్ పార్టీలో పని చేసేందుకు ముందుకొస్తారని పలువురు కాంగ్రెస్ అభిమానులు గ్రామాల్లో చర్చించుకుంటు న్నారు మరోపక్క గతంలో డిసిసి అధ్యక్షులుగా పనిచేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాబురావు కు మంత్రాలయం కాంగ్రెస్ పగ్గాలు అప్ప చెపుతారని మరో పక్క చర్చ జరుగుతుంది మంత్రాలయం కాంగ్రెస్ ఇన్చార్జి విషయమై కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు తనకు ఫోన్ చేస్తున్న మాట వాస్తవమేనని ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కాంగ్రెస్ పెద్దలు సహకారం అందిస్తే మంత్రాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పుర్వవైభవం తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని గోవర్ధన్ రెడ్డి విలేకరులకు తెలిపారు

# అర్హులందరికీ.. పీఎం ఉజ్వల యోజన సిలిండర్

**: డెలివరీలో అదనపు వసూళ్లపై కఠిన చర్యలు**

**: గ్యాస్ ఏజెన్సీలు ధర పట్టికలను స్పష్టంగా ప్రదర్శించాలి**



**కర్నూలు, నవంబర్ 25, ప్రభాతవార్త :**
జిల్లాలో అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద గ్యాస్ కనెక్షన్ అందేలా చర్యలు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉజ్వల యోజన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి బీపీఎల్ కుటుంబం రేషన్ కార్డు, గుర్తింపు పత్రాలతో సమీప గ్యాస్ ఏజెన్సీ వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పథకం మహిళా శక్తీకరణకు, ఆరోగ్యకర వాతావరణం, ఇంటి వంటలో పరిశుభ్రతకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. సిలిండర్ డెలివరీ సమయంలో డెలివరీ సిబ్బంది అదనపు వసూళ్లకు పాల్పడకుండా గ్యాస్ ఏజెన్సీలు కఠినంగా పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. వినియోగదారులకు బిల్లు రసీదు ఇవ్వడం తప్పనిసరి అని, ధర పట్టికలను ప్రతీ ఏజెన్సీ స్పష్టంగా ప్రదర్శించాల్సిందిగా సూచించారు. ఎలాంటి అవకతవకలు గమనించినా వెంటనే జిల్లా హెల్ప్‌లైన్ లేదా సివిల్ సప్లైస్ శాఖకు ఫిర్యాదు చేయాలని ప్రజలను ఆయన కోరారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌లో కర్నూలు జిల్లాలో సంతృప్తి శాతం పెరుగకుండా చర్యలు తీసుకోవాలని కూడా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో ఇంచార్జి సివిల్ సప్లైస్ అధికారి వెంకట రాముడు, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని ప్రజల ఆకాంక్షను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా

**: ఎమ్మెల్సీ బిటి నాయుడు**



**ఆదోని నవంబర్ 25 ప్రభాతవార్త**
ఆదోనిని జిల్లా చేయాలన్న ఆదోని ప్రజల ఆకాంక్షను సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్సీ బీటి నాయుడు పేర్కొన్నారు. ఆదోనిన్ని జిల్లా చేయాలని పట్టణంలోని బీమా సర్కిల్లో చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఎమ్మెల్సీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ ఎంత చరిత్ర కలిగి రెండు ముంబై గా పేరుగాంచిన ఆదోనితో పాటు ఎమ్మిగనూర్, పత్తికొండ, మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లాగా ఏర్పడాలి. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఆదోని కు వచ్చినప్పుడు జిల్లా ఏర్పాటు విషయం పై మాట్లాడడం జరిగిందని, గత ప్రభుత్వం జిల్లాలు విభజించడంలో ఆదోనికి అన్యాయం చేసిందన్నారు. ప్రస్తుత అధికారుల్లో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అప్పులను తీరుస్తూ పరిపాలన చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపేందుకు వయసుతో పని లేకుండా సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు పాటు పడుతున్నారని అన్నారు. ఆదోని జిల్లా ఏర్పాటు కోసం ఉన్న విషయాలను సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రి లోకేష్ బాబు దృష్టికి కచ్చితంగా తీసుకెళ్లి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లెపాడు రామిరెడ్డి, కోసిగి ముత్తురెడ్డి, ఆదినారాయణ రెడ్డి, న్యాయవాది లీలావతి, శంకరప్ప, నాగరాజు స్వామి, మహాదేవ్, రమేష్, వెంకోబా, కుమారస్వామి, గోపి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ద్యేయం

**: ఇమామ్, మౌజ్జిన్‌లకు గౌరవ వేతనం మంజూరు**
**ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**



**ఆత్మకూరు, నవంబర్25, ప్రభాతవార్త:**
మైనార్టీల సంక్షేమం, అభివృద్దే కూటమి ప్రభుత్వ ద్యేయమని శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని ముతవల్లిల సంఘం అధ్యక్షుడు నూర్‌బేగ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇమామ్, మౌజ్జిన్‌లకు గౌరవ వేతనం మంజూరు చేయడం హర్శించదగ విషయమన్నారు. సమాజంలో ప్రతి వర్గాన్ని సమానంగా గౌరవిస్తూ వారి శ్రేయోస్సు కోసం పనిచేస్తున్న నాయకత్వానికి, రాష్ట్ర అభివృద్ధి, శాంతి, సమన్వయానికి మీరు చేస్తున్న సేవలు నిలకడగా కొనసాగాలని ముతవల్లిల సంఘం అధ్యక్షుడు నూర్ బేగ్ అన్నారు. మండలంలోని కొన్ని మసీదుల ఇమామ్, మౌజ్జిన్‌లకు ఇప్పటి వరకు గౌరవ వేతనం అందలేదని ఈ పథకం వారు పొందేలా సంబందిత శాఖలకు దిశానిర్దేశం చేయాలని ఎంఎల్‌ఏను ఆయన కోరారు. ఈ కార ్యక్రమంలో ఇమామ్, మౌజ్జిన్‌లు, మైనార్టీ మత పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

# శ్రీశైలం ఆలయ ఈవోగా ఏడాది పొడిగింపు



**శ్రీశైలం ప్రాజెక్టు నవంబర్ 25, ప్రభాతవార్త :**
శ్రీశైలం మహా పుణ్యక్షేత్రం కు కార్య నిర్వహణ అధికారిగా ఎం.శ్రీనివాసరావును మరో ఏడాది పాటు గడువు పొడగిస్తూ ప్రభుత్వము ఉత్తర్వులను జారీ చేసింది. జీవో ఆర్ టి నెంబర్ 1465 ను అనుసరిస్తూ మంగళవారం నాడు విడుదల చేసింది. గత ఏడాది డిసెంబర్ నాలుగవ తేదీన శ్రీశైలం దేవస్థానం కు కార్య నిర్వహణ అధికారిగా విధులు చేపట్టడం జరిగింది. ఈ డిసెంబర్ మాసం నాటికి సంవత్సర కాలము ముగియడం జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే మరో ఏడాది పాటు శ్రీశైలం దేవస్థానం కు ఈవోగా శ్రీనివాసరావును కొనసాగించేందుకు ఉత్తర్వులను జారీ చేశారు.

# ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని మంత్రి నారా లోకేష్‌కు వినతి

- **మౌలిక వసతులు, పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి పెట్టండి**
- **మంత్రి నారా లోకేష్‌కు విన్నవించిన టీడీపీ సీనియర్ నాయకులు గుడిసె కృష్ణమ్మ**



**ఆదోనిటౌన్, నవంబరు25, ప్రభాతవార్త;**
ఆదోని ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నారా లోకేష్‌ను కలిసినట్లు టీడీపీ సీనియర్ నాయకురాలు గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని, పరిపాలనా సౌలభ్యం కోసం మూడు మండలాలుగా విభజించాలని లోకేష్‌ను కోరినట్లు తెలిపారు. ఆదోని జిల్లాగా ఏర్పడేందుకు అన్ని అర్హతలు కలిగి ఉందని, ఇది ప్రజల చిరకాల ఆకాంక్ష అని గుడిసె కృష్ణమ్మ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. కొత్త జిల్లాల ఏర్పాటు సందర్బంగా ఆదోనిని విస్మరించడం వల్ల అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పునరాలోచన చేసి ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఆదోని ప్రాంతాన్ని పరిపాలనా సౌలభ్యం కోసం మూడు కొత్త మండలాలుగా విభజించాలని కోరారు. ఆదోనిలో పెండింగ్‌లో ఉన్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి లోకేష్‌కు విన్నవించారు. ప్రాథమిక అవసరాలు తీర్చడం ద్వారానే ఆదోనిలో జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని సూచించారు. యువత ఉపాధి కోసం ఆదోని చుట్టుపక్కల ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునీకీకరించి అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే ఆదోనిలో కొత్త కోర్సులు, ఉన్నత విద్యా కళాశాలలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యారంగాన్ని బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆదోని జిల్లా కోసం రాజీనామాకు సిద్ధం

**: ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి.**



**ఆదోని నవంబర్ 25 ప్రభాతవార్త :**
ఆదోని జిల్లా కోసం రాజీనామా చేసేందుకు సిద్ధమని మంత్రాలయం వైసీపీ ఎమ్మెల్యే బాలనాగ రెడ్డి అన్నారు. మంగళవారం ఆదోని సాధన సమితి దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ఆదోని జిల్లా చేస్తేనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లా సాధన కోసం పది రోజులుగా దీక్ష జరుగుతున్న. సీఎం చంద్రబాబు నాయుడు మాత్రం కాలయాపన చేయటం సరికాదని విస్మరించారు. జిల్లా సాధన కోసం చేపట్టే ప్రజా ఉద్యమాలకు తమ సహకారం అందిస్తామని అన్నారు

# కర్నూలు పర్యటించిన మహిళా కమిషన్ సభ్యురాలు



**కర్నూల్ హాస్పిటల్ నవంబర్ 25 ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలు రుఖియా బేగం ఈరోజు కర్నూలు పర్యటించారు. జీజీహెచ్‌లోని వన్ స్టాప్ సెంటర్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. మైక్యూర్ హాస్పిటల్‌లో రోగులను పలకరించారు. మహిళా పోలీస్ స్టేషన్, జిల్లా ఎస్పీతో సమావేశమై మహిళల భద్రత, పాక్సో కేసులపై చర్చించారు. ఐసీడీఎస్ అర్బన్ ఆఫీసులో అధికారులతో పోషకాహారం అమలు పరిస్థితులను సమీక్షించారు. కేవీర్ కళాశాలలో విద్యార్థులకు హింస వ్యతిరేకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ పి. విజయ, ఈఓ రాజేశ్వరి, మేరీ స్వర్ణలత పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్నకు కార్తీక మాసం అధిక రాబడి..

**: హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.7.27 కో ట్లు .**



**శ్రీశైలం ప్రాజెక్టు నవంబర్ 25, ప్రభాతవార్త :**
అష్టాదశ శక్తిపీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మల్లన్న కు కార్తీక మాసంలో అధిక రాబడి లభించింది. మంగళవారం నాడు హుండీ ఆదాయాన్ని లెక్కించారు. దేవస్థానానికి మొత్తం రూ.7,27,26,400 / నగదు రాబడిగా లభించింది. కార్తీకమాసంలో ఇంత అధికమొత్తంలో హుండీ రాబడిగా లభించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ హుండీల రాబడిని భక్తులు గత 33 రోజులలో సమర్పించడం జరిగింది. కాగా గత సంవత్సర కార్తీకమాసంలో రూ. 5,96,92,376/ లు రాబడిగా లభించడం జరిగింది. గత సంవతర్సరం కార్తీకామసంకంటే ఈ సంవత్సరం కార్తీకమాసంలో రూ.1,30,34,024లు అధిక రాబడిగా లభించడం విశేషం. అలాగే ఈ హుండీలో 117 గ్రాముల 800 మిల్లీగ్రాముల బంగారు, 7కేజీ 230 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 646 - యుఎస్ఏ డాలర్లు, 120 - యు.ఏ.ఈ దిర్హమ్స్, 85 - సౌదిరియాల్స్, 136 కత్తార్ రియాల్స్, 30 - సింగపూర్ డాలర్లు, 85- ఇంగ్లాడ్ పౌండ్స్ 200 - ఓమన్ బైంసా, 25 - ఆస్ట్రేలియా డాలర్లు మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు మరియు దేవదాయ శాఖ ఇన్ స్పెక్టర్ హరిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నా మీకోసం..



**ఎమ్మిగనూరు రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త**
మండల పరిధిలోని గార్లదిన్నె గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. మంగళవారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే బివి మాట్లాడుతూ గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పనితీరు పట్ల రైతులు, ప్రజలు అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రచ్చబండ కార్యక్రమంలో గ్రామంలో నీటి సమస్య, కాలువలు, రోడ్లు, మొదలగునవి ప్రజలను అడిగి తెలుసుకొని త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ మల్లయ్య, మండల అధ్యక్షులు కేటి వెంకటేశ్వర్లు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో.. ప్రసవాలు పెంచాలి

**– డిఎం అండ్ హెచ్ఓ వెంకటరమణ**



**రుద్రవరం, నవంబరు 25, ప్రభాతవార్త:**
ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ప్రసవాలు పెరిగేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ అన్నారు. మంగళవారం ఆలమూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ఓ వెంకటరమణ అకస్మిక తనిఖీచేశారు. ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులు అమర్నాథ్‌రెడ్డి, నాగశ్రీజరెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల గురించి విచారించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో గర్భవతుల ప్రసవాల సంఖ్య పెంచడానికి ఆరోగ్యకేంద్రాల సిబ్బంది కృషిచేయాలన్నారు. గర్భవతులు, పసిపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయాలన్నారు. తద్వారా మాతృ మరియు శిశు మరణాల శాతం గణనీయంగా తగ్గించడనాఇకి వీలవుతుందన్నారు. ప్రస్తుతం ఆశాలు, మేల్ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి చేస్తున్న లిప్రసీ కేస్ డిటక్షన్ క్యాంపెయిన్‌ను ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అలాగే ఆరోగ్యకేంద్రం పరిసరాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది మూమెంట్ రిజిష్టర్‌ను తప ్పనిసరిగా నిర్వహించాలన్నారు. పలు రకాల జబ్బులతో వచ్చే రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఈయన వెంట ఆరోగ్యకేంద్ర సిబ్బంది ఉన్నారు.

# మధ్యాహ్న బడి భోజన పథకం పగడ్బందీగా అమలు చేయాలి

**: పిల్లలందరూ ఇష్టపడి భోజనం చేసేలా చర్యలు చేపట్టాలి..**



**నంద్యాల, నవంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి :**
డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మధ్యాహ్న బడి భోజన పథకంపై సంబంధిత అధికారులతో స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లలందరూ ఇష్టపడి భోజనం చేసేలా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలు చేయాలన్నారు. జిల్లాలో పోషకాహార లోపాన్ని నివారించడానికి, బడికి వస్తున్న పిల్లల సంఖ్యను పెంచేందుకు, పిల్లల మధ్య సామాజిక బంధాలను మెరుగుపరిచేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం అమలు చేస్తున్నామని ఈ పథకంలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు.

# చిరువ్యాపారులకు న్యాయం చేస్తా

**నంద్యాల, నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల నూనెపల్లె ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఉనన చిరువ్యాపారుల జీవనము కోసం న్యాయం చేస్తానని రాష్ట్ర న్యాయ ముస్లీంమైనార్టి శాఖ మంత్రి యన్ఎండి ఫరూక్ అన్నారు. మంగళవారము సిపియంనాయకులు తోలమద్దులు, శ్రీనివాసమూర్తి, నూనెపల్లె మాజీ కౌన్సిలర్‌శివశంఖరయాదవ్ గుదేట్టఇ వెంకటేశ్వర్లు మంజులసుబ్బరాయుడు మంత్రి చిరువ్యాపారుల తరుపున వినతి పత్రము ఇచ్చారు. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ చిరువ్యాపారుల జీవనమునకు తాను భరోసా ఇస్తున్నాని చెప్పారు,.



# మానవతా దృక్పథంతో డ్రైవర్లు నిబందనలు పాటించండి

**: ప్రతి ఒక్కరు తప్పనిసరిగ్గా యూనిఫామ్ ధరించాలి**

**: డిఎస్పీ రామాంజి నాయక్, అర్బన్ సిఐ డి.రాము**



**ఆత్మకూరు, నవంబర్ 25, ప్రభాతవార్త:**
రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని ఆత్మ కూరు డిఎస్పీ రామాంజి నాయక్, అర్బన్ సిఐ రాములు అన్నారు. మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్‌లో ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యవసరం అని నంద్యాల జిల్లా పోలీసులు, ఆటో డ్రైవర్లకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైవింగ్ అనేది కేవలం వృత్తి మాత్రమే కాదు వంద మంది ప్రాణాలకు సంబందించిన బాధ్యత ప్రతి డ్రైవర్ నిబందనలను చట్టం భయం కోసం కాకుండా ఒక మానవతా దృక్పథంతో పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ ఎటువంటి ప్రమాదాలు కాకుండా చూసుకోవాలని కోరారు. రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఎవరైనా అనుమానితులు కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకట నారాయణరెడ్డి, పోలీసులు, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గోన్నారు

# డిఎస్పి శ్రీనివాసులకు చిరు సత్కారం

**: అసాంఘిక శక్తులను అణచిన సేవలకు అభినందనలు**

**: శనేశ్వరాలయం పూజారి విహారి చేత పూలమాలతో సన్మానం**



**డోన్, నవంబర్ 25: ప్రభాతవార్త :**
డోన్ పోలీస్ సబ్ డివిజన్లో శాంతిభద్రతల పర్యవేక్షణలో అహర్నిశలు కృషి చేస్తూ, సామాజిక శక్తులను నియంత్రించి ప్రజలకు ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తున్న డిఎస్పి పేదరాశి శ్రీనివాసులుకు మంగళవారం సకల శుభకర శ్రీ శనేశ్వరాలయం పూజారి విహారి చిరు సత్కారం చేశారు. ఇటు శాంతిభద్రతలు, అటు సామాజిక సేవలో ముందుండే డిఎస్పి చేస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా పూజారి విహారి ప్రశంసించారు. డిఎస్పిని పూలమాలతో సత్కరించి, దుస్సలువతో సన్మానించిన పూజారి విహారి, వారాహి అమ్మవారి విగ్రహాన్ని జ్ఞాపికగా అందజేశారు. వారాహి అమ్మవారి విగ్రహ దాతగా డిఎస్పి.. డోన్ పట్టణ శివారులోని ఉడుములపాడు సమీపంలో నూతన శనేశ్వరాలయాన్ని నిర్మిస్తున్నట్లు డిఎస్పికి వివరించి ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని పూజారి విహారి కోరారు. ఇందుకు స్పందించిన డిఎస్పి శ్రీనివాసులు, కొత్త దేవాలయంలో వారాహి అమ్మవారి విగ్రహాన్ని స్వయంగా తన ఆర్థిక సౌజన్యంతో ప్రతిష్టించేందుకు అందజేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో పాతపేట ఆంజనేయ స్వామి గుడి పూజారి నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# ఎలక్టర్ల మ్యాపింగ్.. త్వరగా చేయండి

**బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి నమోదు పూర్తి చేయాలి : జాయింట్ కలెక్టర్**

**కర్నూలు, నవంబర్ 25, ప్రభాతవార్త:**
ఎలక్టర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని పాణ్యం నియోజకవర్గం ఎన్నికల అధికారి మరియు జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఫామ్-6, 7, 8లకు సంబంధించిన నివేదికలను సిద్ధం చేసి ఎన్నికల సంఘానికి పంపినట్లు పేర్కొన్నారు. పాణ్యం అర్బన్ వార్డుల్లో ఎలక్టర్ల నమోదు శాతం తక్కువగా ఉండడంతో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి అర్హత ఉన్న పౌరుడు తప్పక ఓటరుగా నమోదు కావాల్సిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా నూరుల్ కమర్ తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ ఆంజనేయులు, పాణ్యం ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ అనురాధ, టిడిపి తరఫున నాగేశ్వర రెడ్డి, సిపిఎం తరఫున రామకృష్ణ, బిజెపి తరపున రామ్మోహన్ రెడ్డి, జనసేన తరపున బి. మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

